News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :216 | ఖమ్మం | మంగళవారం సెప్టెంబర్ 16, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## రూ. 10 కోట్లకు బండి సంజయ్‌పై కేటీఆర్ పరువు నష్టం దావా

- హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించిన కేటీఆర్
- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఆధారాలు లేకుండా ఆరోపణలు చేశారన్న కేటీఆర్
- లీగల్ నోటీసుకు స్పందించకపోవడంతో కోర్టులో పిటిషన్



హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేంద్ర మంత్రి బండి సంజయ్?పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ న్యాయ పోరాటానికి దిగారు. ఈ మేరకు హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో బండి సంజయ్?పై రూ.10 కోట్ల పరువు నష్టం దావా దాఖలు చేశారు కేటీఆర్. కేటీఆర్ పిటిషన్?ను? 2025, డిసెంబర్ 15కి వాయిదా వేసింది సిటీ సివిల్ కోర్టు.

**బండి సంజయ్ ఏమన్నారంటే..?**

తెలంగాణ పాలిటిక్స్?లో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసుపై గతంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎస్ఐబీను కేటీఆర్ సొంత అవసరాలకు వాడుకున్నారని.. కేసీఆర్ దగ్గర పనిచేసిన మంత్రుల ఫోన్లు కూడా

వివరాలు 2లో..

## నీ సంగతి ఏందో త్వరలో బయటపెడతా

### KTR పరువు నష్టం కేసుపై బండి సంజయ్ రియాక్షన్

- కేటీఆర్ వేసిన పరువు నష్టం దావాపై స్పందించిన బండి సంజయ్
- పరువు నష్టం దావాను న్యాయపరంగా ఎదుర్కొంటానన్న బండి సంజయ్
- కేటీఆర్‌లా రాజకీయాలు చేయనని పేర్కొన్న బండి సంజయ్
- విమర్శలను రాజకీయంగా ఎదుర్కొంటాని స్పష్టీకరణ

వివరాలు 2లో..

## దేశంలోని చొరబాటు దారులను వెనక్కి పంపుతాం



పూర్ణియా : దేశం లోని చొరబాటుదారులందర్నీ తమ ప్రభుత్వం వెనక్కి పంపుతుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ), కాంగ్రెస్ పార్టీలు రెండూ బిహార్ ఐడెంటిటీని ప్రమాదంలో పడేస్తున్నాయని విమర్శించారు. ఆర్జేడీ-కాంగ్రెస్ హయాంలో బిహార్ ఇబ్బందుల పాలైందని అన్నారు.

వివరాలు 2లో..

## సమానత్వం ఉంటే మతం ఎందుకు మారుతారు?

### వివాదం రేపిన సీఎం సిద్ధరామయ్య వ్యాఖ్యలు



హిందువులు తమ మతాన్ని వదిలి వేరొక మతంలోకి ప్రవేశించడం పై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. హిందూ కమ్యూనిటీలో సమానత్వం ఉంటే మతం మారడమనేదే ఉండదని అన్నారు. బెంగళూరులో మీడియాతో సోమవారం నాడు మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

వివరాలు 2లో..



# వీధి దీపాలపై పక్కాగా లెక్క

- ఎల్ఈడీ స్ట్రీట్ లైట్లకు కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో లింక్
- పగటిపూట విద్యుత్? దుర్వినియోగం కాకుండా పక్కాగా పర్యవేక్షణ
- అధికారులకు సీఎం రేవంత్? ఆదేశం
- ప్రతి పోల్ సర్వే చేసి.. ఎన్ని ఎల్ఈడీ లైట్లు అవసరమో లెక్క తీయండి
- కొత్త లైట్ల ఏర్పాటుకు పేరొందిన కంపెనీలను టెండర్లకు ఆహ్వానించండి
- గ్రామస్థాయిలో పర్యవేక్షణ సర్పంచులకే.. జిల్లాస్థాయిలో అదనపు కలెక్టర్లకు
- స్ట్రీట్ లైట్లు, కంట్రోల్ బాక్స్‌ల పనితీరు పర్యవేక్షణకు ప్రత్యేక వ్యవస్థ
- హైదరాబాద్ ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని ఆదేశం
- మున్సిపల్, పంచాయతీరాజ్, జీహెచ్ఎంసీ ఆఫీసర్లతో రివ్యూ



రాష్ట్రంలో అన్ని ఎల్ఈడీ స్ట్రీట్?లైట్లను హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. గ్రామాల్లో ఇప్పటికే అందుబాటులో ఉన్న స్ట్రీట్?లైట్లు వెలుగుతున్నాయా? లేదా?, కొత్తగా ఎన్ని అవసరమున్నాయి? అనేది పక్కాగా అంచనా వేయాలని, ప్రతి పోల్ సర్వే చేయాలని సూచించారు. రాత్రిపూట ఎల్ఈడీ లైట్లు పనిచేయడంతోపాటు

వివరాలు 2లో..


## నాలాలో కొట్టుకుపోయిన బాధిత కుటుంబాలకు రూ. 5లక్షల ఎక్స్ గ్రేషియా



హైదరాబాద్ నాలా ప్రమాదంలో గల్లంతైన బాధిత కుటుంబ సభ్యులకు నష్ట పరిహారం రూ. 5 లక్షలు చెల్లిస్తామన్నారు కలెక్టర్ హరిచందన.అఫ్జల్ సాగర్ నాలాను హైడ్రా కమిషనర్ రంగనాథ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె.. నాలాలో గల్లంతైన వారి మృతదేహాలు దొరకలేదు, దొరికిన తరువాత

వివరాలు 2లో..

## తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం.. సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవం




హైదరాబాద్: సెప్టెంబర్ 17వ తేదీ.. తెలంగాణ రాజకీయాల్లో పొలిటికల్ హీట్ డే కూడానూ.. విమోచనమా.. విలీనమా అనే కాంట్రవర్సీ ఎన్నో ఏళ్లుగా నడుస్తూనే ఉంది. ఇలా.. సెప్టెంబర్ 17ను ఎవరికి నచ్చిన విధంగా వారు సెలబ్రేట్ చేసుకుంటున్నారు.

వివరాలు 2లో..

## భగ్గుమన్న స్టేషన్‌ఘన్‌పూర్ రాజకీయం

- హనుమకొండలో మాజీ ఎమ్మెల్యే రాజయ్య గృహనిర్బంధం
- ఉద్రిక్తత నడుమ కొనసాగిన రాజయ్య పాదయాత్ర
- తాటికొండ రాజయ్య పాదయాత్రకు బ్రేక్ వేసిన పోలీసులు
- పాదయాత్రకు వెళ్లకుండా గృహ నిర్బంధం
- కడియం శ్రీహరిపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన రాజయ్య

వివరాలు 2లో..



## ఆక్వా రైతులకు విద్యుత్ నమోదుకు నెల రోజుల సమయం పొడిగింపు

**యూరియా వాడకాన్ని తగ్గిస్తే బస్తాకు రూ.800 చొప్పున రైతులకు అందిస్తాము.**



అమరావతి, సెప్టెంబర్ 15: రాష్ట ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. సంక్షోభంలో ఉన్న ఆక్వా రంగాన్ని ఆదుకునేందుకు యూనిట్ విద్యుత్ రూ.1.50 కే ఇవ్వాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. అయితే ఈ రాయితీ పొందేందుకు ఆక్వా రైతులకు మరో నెలరోజులు సమయం ఇచ్చింది. ఇప్పటి వరకూ కేవలం 30 శాతం మంది మాత్రమే ఈ రాయితీ విద్యుత్ కోసం నమోదు చేసుకున్నారని కలెక్టర్ల సమావేశంలో అధికారులు సీఎం చంద్రబాబుకు నివేదించారు.

వివరాలు 2లో..




## కమీషన్లు వచ్చే పనులకే ప్రయారిటీ ఇచ్చిండ్రు

### బీఆర్ఎస్‌పై మంత్రి వివేక్ ఫైర్

మంచిర్యాల: చెన్నూరు నియోజకవర్గంలో ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కమీషన్లు వచ్చే పనులకే మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ప్రయారిటీ ఇచ్చాడని మంత్రి వివేక్ విమర్శించారు. సోమవారం (సెప్టెంబర్ 15) మందమర్రి బీ1 కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మందమర్రి మండల నాయకులు, కార్యకర్తలతో మంత్రి వివేక్ సమావేశమయ్యారు. గ్రామాలు, వార్డుల్లో నెలకొన్న సమస్యలు, జరుగుతున్న అభివృద్ధి పనులపై కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ.. కోట్ల రూపాయల నిధులను దుర్వినియోగం చేసి గత ఎమ్మెల్యే కమీషన్లు దండుకున్నాడని విమర్శించారు. నియోజక వర్గంలోని మున్సిపాలిటీలు, గ్రామాల్లో

వివరాలు 2లో..

## ఫీజు రీయింబర్స్‌మెంట్ చర్చలు సఫలం..

### బంద్ విరమించుకున్న ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు



హైదరాబాద్: ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రభుత్వం, ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాల మధ్య జరిగిన చర్చలు సఫలం అయ్యాయి. ప్రభుత్వం నిధుల విడుదలకు ఒప్పుకోవడంతో ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు బంద్ నిర్ణయాన్ని విరమించుకున్నాయి. దీంతో 2025, సెప్టెంబర్ 16 నుంచి

వివరాలు 2లో..

## మహిళలకు రాజకీయ అవకాశాలతోనే అభివృద్ధి సాధ్యం



మహిళా సాధికారత మహిళలకే పరిమితం కాదని, సమాజం మొత్తానికి స్వేచ్ఛ, బలమైన ప్రజాస్వామిక సమాజాన్ని ఇస్తుందని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ వ్యాఖ్యానించారు. సోమవారం తిరుపతిలో రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాల శాసనసభల మహిళా

వివరాలు 2లో..

# వీధి దీపాలపై పక్కాగా లెక్క

- మొదటి పేజి తరువాయి

పగటిపూట దుర్వినియోగం కాకుండా పర్యవేక్షణ ఉండాలని, అన్ని గ్రామాల ఎల్ఈడీ డ్యాష్ బోర్డు మండల స్థాయిలో ఎంపీడీవో పర్యవేక్షణలో ఉండాలని చెప్పారు. జిల్లాలో అడిషనల్ కలెక్టర్‌కు ఈ బాధ్యతలు అప్పగించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా ఎల్ఈడీ స్ట్రీట్? లైట్ల ఏర్పాటు, నిర్వహణకు టెండర్లు పిలవాలని సూచించారు. ఎల్ఈడీ లైట్ల తయారీలో పేరొందిన కంపెనీలను ఆహ్వానించాలని, ఏడేండ్ల పాటు నిర్వహణ బాధ్యతలు కంపెనీలకు అప్పగించాలని అన్నారు. నిర్వహణ పక్కాగా ఉండేందుకు వీలుగా టెండర్ నిబంధనలను రూపొందించుకోవాలని ఆదేశించారు. సోమవారం హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మున్సిపల్, పంచాయతీరాజ్, జీహెచ్ఎంసీ అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాల పరిధిలో 16.16 లక్షల ఎల్ఈడీ వీధి దీపాలున్నాయని, వరంగల్, నల్గొండ, జనగాం, నారాయణపేట జిల్లాల్లో ఎల్ఈడీ లైట్ల కాంట్రాక్టు ఏజెన్సీ అధ్వర్యంలో ఉందని అధికారులు వివరించారు. జీహెచ్ఎంసీ పరిధిలో 5.50 లక్షల ఎల్ఈడీ లైట్లు ఉన్నాయని, ఔటర్? రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ సిటీని కూడా కలిపితే మొత్తం 7.50 లక్షల లైట్లు అవసరమవుతాయని సీఎంకు మున్సిపల్ శాఖ నివేదించింది. గతంలో ఉన్న ఏజెన్సీ కాంట్రాక్టు ముగియడంతో ఇప్పుడు చాలాచోట్ల లైట్లు వెలగడం లేదని, నిర్వహణ కూడా సరిగా జరగలేదని అధికారులు వెల్లడించారు.

**స్ట్రీట్‌లైట్ల నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థ**

ఎల్ఈడీ లైట్లతోపాటు కంట్రోల్ బాక్సుల ఏర్పాటు, నిరంతరం అవి పనిచేస్తున్నాయా? లేదా?, ఏయే ప్రాంతాల్లో ఇబ్బందులున్నాయో తెలుసుకునేందుకు ప్రత్యేకంగా వ్యవస్థ ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఐఐటీ హైదరాబాద్‌లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని సూచించారు. కోర్ అర్బన్ సిటీ ఏరియాతో పాటు ఔటర్?ఆవల ఉన్న మున్సిపాలిటీల్లోనూ ఎల్ఈడీ లైట్ల ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ మున్సిపాలిటీలతోపాటు కొన్ని మున్సిపాలిటీల్లో కొత్త గ్రామాల విలీనం, గ్రామాల మార్పులు చేర్పులు జరిగాయని అన్నారు. వాటన్నింటినీ పరిగణనలోకి తీసుకొని ఎల్ఈడీ లైట్ల అంచనా వేయాలని సీఎం సూచించారు. కోర్ అర్బన్ సిటీతోపాటు మున్సిపాలిటీల్లో ఎల్ఈడీ లైట్లకు కూడా టెండర్లు పిలవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంవో కార్యదర్శి మాణిక్ రాజ్, పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, కోర్ అర్బన్ ఏరియా మున్సిపల్ సెక్రటరీ ఇలంబర్తి, మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి, జీ హెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ శ్రీజన పాల్గొన్నారు.

**స్ట్రీట్‌లైట్లపై పర్యవేక్షణ పక్కాగా ఉండాలి**

రాష్ట్రమంతటా ఎల్ఈడీ వీధి దీపాలపై పర్యవేక్షణ పక్కాగా ఉండాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. గ్రామాల్లో వీధి దీపాల ఏర్పాటు, వాటి నిర్వహణ బాధ్యతలను సర్పంచులకే అప్ప గించాలన్నారు. గ్రామాల్లో అవసరమైనన్ని కొత్త ఎల్ఈడీ లైట్లను అమర్చడంతోపాటు వాటిని సమర్థం గా నిర్వహించే నిర్వహణ అధికారం పంచాయతీల పరిధిలోనే ఉండాలని స్పష్టం చేశా రు. కోర్ అర్బన్ సిటీ పరిధిలో జీహెచ్ఎంసీతోపాటు కొత్తగా చేరిన కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని.. ఎల్ఈడీ లైట్ల అవసరాన్ని అంచనా వేయాలని సీఎం ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలో స్ట్రీట్ లైట్లకు ప్రతి నెలా రూ. 8 కోట్ల కరెంటు బిల్లు అవుతున్నందు న, సోలార్ పవర్ వినియోగించే అంశంపై సాధ్యాసాధ్యాలను స్టడీ చేయాలని అధికారులను ఆదేశించారు.

# నీ సంగతి ఏందో త్వరలో బయటపెడతా

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో నిరాధార ఆరోపణలు చేశారని కేంద్ర మంత్రి బండి సంజయ్?పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రూ.10 కోట్ల పరువు నష్టం దావా వేశారు. ఈ క్రమంలో కేటీఆర్ పరువు నష్టం దావా కేసుపై బండి సంజయ్ స్పందించారు. సోమవారం (సెప్టెంబర్ 15) ఆయన కరీంనగర్?లో మీడియాతో మాట్లాడుతూ.. కేటీఆర్ పరువు నష్టం దావా వేసి బెదిరించే ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు.కేటీఆర్ వేసిన డిఫమేషన్ కేసును న్యాయపరంగా ఎదుర్కొంటానని తెలిపారు. గతంలో తొమ్మిది సార్లు జైల్?కు వెళ్ళి వచ్చా.. నాపై వందకు పైగా కేసులు ఉన్నాయని ఇలాంటి ఉడత ఊపులకు భయపడేది లేదన్నారు. గతంలో తాను లవంగం తింటే తంబాకు తిన్నానని అన్నారు. కావాలనుకుంటే కేటీఆర్ లాగా నేను పరువు నష్టం దావా కేసులు వేయొచ్చు. కానీ నేను రాజకీయంగా ఎదుర్కొంటా.. ఇలా పరువు నష్టం దావాలు వేసి బెదిరించే ప్రయత్నం చేయనని చెప్పారు.బీఆర్ఎస్ హయాంలో ఫోన్లు ట్యాప్ చేయకపోతే కుటుంబ సభ్యులతో సహా దేవుడు సన్నిధికి రమ్మని సవాల్ విసిరా. మరీ కేటీఆర్ ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. కేటీఆర్ అమెరికాలో ఎవరెవరిని కలిశాడో.. ఆయన సంగతి ఏందో త్వరలో బయటపెడతానని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు బండి సంజయ్. కాగా, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేంద్ర మంత్రి బండి సంజయ్?పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ న్యాయ పోరాటానికి దిగారు. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ జరుగుతోన్న సమయంలో తనపై నిరాధార ఆరోపణలు చేశారని హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో బండి సంజయ్?పై కేటీఆర్ రూ.10 కోట్ల పరువు నష్టం దావా దాఖలు చేశారు. కేటీఆర్ పిటిషన్?పై విచారణను? 2025, డిసెంబర్ 15కి వాయిదా వేసింది సిటీ సివిల్ కోర్టు.

# ఆక్వా రైతులకు విద్యుత్ నమోదుకు నెల రోజుల సమయం పొడిగింపు

- మొదటి పేజి తరువాయి

ఈ నేపథ్యంలో ఆక్వా రైతులకు మరో నెల రోజులు సమయం ఇవ్వాలని, ఆ తర్వాత నమోదు చేసుకున్న వారికి రాయితీ విద్యుత్ అందించాలని ఆదేశించారు. రాష్ట్రం లోని ఆక్వా రైతులకు ప్రభుత్వం శుభవార్త వినిపించింది. ఆక్వా రైతులకు రూ. 1.50 కే యూనిట్ విద్యుత్ అందించాలని నిర్ణయించింది. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. సచివాలయం వేదికగా జిల్లా కలెక్టర్ల సమావేశం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ సమావేశంలో చంద్రబాబు ఈ మేరకు అధికారులను ఆదేశించారు. సంక్షోభంలో ఉన్న ఆక్వా రంగాన్ని అదుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. సమావేశం సందర్భంగా రాష్ట్రంలో 5 లక్షల ఎకరాల్లో ఆక్వా కల్చర్ సాగులో ఉందని అధికారులు చంద్రబాబుకు వివరించారు. రాయితీ విద్యుత్ సౌకర్యం అందించేందుకు ఆక్వాకల్చర్ ను జోన్, నాన్ జోన్ కింద విభజించినట్లు తెలిపారు. అయితే రాయితీ విద్యుత్ కోసం ఆ క్వా రైతులు ఇప్పటి వరకూ 30 శాతం మంది మాత్రమే నమోదు చేసుకున్నట్లు అధికారులు చంద్రబాబుకు వివరిం చారు. ఈ నేపథ్యంలో ఆక్వా రైతులు అందరూ రాయితీ విద్యుత్ కోసం నమోదు చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. నెలరోజుల్లోగా రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, ఆ లోపు రిజిస్ట్రేషన్ చేసుకున్న లబ్ధిదారులు అందరికీ రూ. 1.50 కు యూనిట్ విద్యుత్ అందివ్వాలని చంద్రబాబు ఆదేశించారు. ఆక్వా ఉత్పత్తులకు ట్రేసబులిటీ, సర్టిఫికేషన్ కూడా చేయాలని సూచించారు. ఆక్వా రంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని వివరించారు, మరో వైపు కలెక్టర్ల సమావేశంలో చంద్రబాబు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రైతులు యూరియా వాడకాన్ని తగ్గించేలా ప్రోత్సాహకం ప్రకటించారు. యూరియా వాడకాన్ని తగ్గిస్తే ప్రతి బస్తాకు రూ.800 చొప్పున నేరుగా రైతులకు అందిస్తామని చంద్రబాబు ప్రకటించారు. రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని సూచించారు. మరో వైపు పాడి పరిశ్రమ అనేది రైతులకు మంచి ఆదాయ మార్గంగా మారిందని చంద్రబాబు చెప్పుకొచ్చారు. దాణా ఉత్పత్తిని డ్వాక్రా గ్రూపులకు అనుసంధానం చేసే ఆలోచన పరిశీలించాలి అని సూచించారు. అలాగే ఇల్లు లేని పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్ల స్థలం ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో భూమి లభ్యత లేకుంటే గ్రూప్ హౌసింగ్ విధానం అనుసరించాలని సూచించారు. సెంట్ పట్టా తీసుకునేందుకు ఆసక్తి చూపకపోతే, ఆ భూమిని పరిశ్రమలకు కేటాయించాలని సూచించారు. అలాగే వారికి కొత్త ఉచిత ఇళ్ల పట్టాల పథకంలో చోటు కల్పించాలని కలెక్టర్లను ఆదేశించారు.

# దేశంలోని చొరబాటు దారులను వెనక్కి పంపుతాం

- మొదటి పేజి తరువాయి

పూర్ణియాలో సోమవారం నాడు పలు ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ బిహార్ అభివృద్ధిని చూసి కాంగ్రెస్, ఆర్జేడీ ఓర్వలేకున్నాయని, అందువల్లే అనవసరమైన అంశాలను లేవనెత్తుతున్నాయని ఎద్దేవా చేశారు. అయితే బిహార్ ప్రజలు, ముఖ్యంగా మహిళలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు గట్టి సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ రోజు సీమాంచల్, ఈస్ట్రన్ ఇండియాలో డొమోగ్రాఫిక్ సంక్షోభం తలెత్తింది. బిహార్, బెంగాల్, అస్సాం, చాలా రాష్ట్రాలు తమ ఆడకూతుళ్లు, సోదరీమణుల భద్రత పై ఆందోళనగా ఉన్నాయి. అందుకోసమే ఎర్రకోట నుంచి నేను డెమోగ్రఫీ మిషన్‌ను ప్రకటించాను. కానీ ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్, ఆర్జేడీ లు చొరబాటు దారులకు కొమ్ముకాస్తూ నిస్సిగ్గుగా నినాదాలు చేస్తున్నాయి. బయట దేశాల నుంచి వచ్చిన చొరబాటు దారులను కాపాడేందుకు యాత్రలు తీస్తున్నాయి అని మోదీ విరుచుకు పడ్డారు. సొంత కుటుంబాల గురించి మాత్రమే ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఆలోచిస్తారని, తాము మాత్రం సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ నే విశ్వసిస్తామని మోదీ చెప్పారు. జీఎస్టీ సంస్కరణల పై ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రస్తావిస్తూ, దేశవ్యాప్తంగా గణనీయంగా తగ్గిన జీఎస్టీ సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వస్తుందన్నారు. ప్రజల పొదుపు పట్ల తనకున్న చిత్తశుద్ధి కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. జీఎస్టీ తగ్గింపుల కారణంగా వంటింటి ఖర్చులు చాలా వరకూ తగ్గుతాయని వివరించారు. టూత్ పేస్ట్ నుంచి సబ్బులు, షాంపూలు, నెయ్యి, ఇతర ఆహార పదార్థాల ధరలు తగ్గుతాయని చెప్పారు. పేద ప్రజల సంక్షేమానికి తమ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

### మహిళలకు రాజకీయ అవకాశాలతోనే

# అభివృద్ధి సాధ్యం

- మొదటి పేజి తరువాయి

సాధికారత కమిటీ జాతీయ సదస్సు రెండో రోజు కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సతి, బాల్య వివాహాలు వేదకాలంలో లేవని చెప్పుకొచ్చారు. మహిళలు గౌరవించబడిన చోట దైవత్వం వికసిస్తోందని చెప్పటం ద్వారా వేదకాలంలో మహిళలను ఎంతగా గౌరవించేవారో మనుస్మృతి స్పష్టం చేస్తోందని ఉద్ఘాటించారు. భారతదేశంలో మహిళల సమానత్వానికి మతం ఎంతో పెద్ద పాత్ర పోషించిందని నొక్కి చెప్పారు. ఒక కుటుంబంలో మహిళ ఆనందంగా ఉంటే, ఆ కుటుంబం మొత్తం ఆనందంగా ఉంటుందని, ఇదే దేశం మొత్తానికి వర్తిస్తోందని పేర్కొన్నారు గవర్నర్. వైదిక భారతదేశంలో మహిళలకు విద్యా అవకాశాలు అన్ని వర్గాలకు అందేవి. కవయిత్రి మొల్ల, సంస్కృతం లోని రామాయణాన్ని తెలుగు లోకి అనువదించారు. రాజా రామ్ మోహన్ రాయ్ బాల్య వివాహాల రద్దు, వింతంతు పునర్వివాహ చట్టాలను తీసుకువచ్చారు. మార్పు మాత్రమే లోకంలో శాశ్వతమైనది, మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో పోటీ పడుతున్నారు. మహిళల రక్షణ హక్కుల కోసం అనేక తీర్పులు, అనేక చట్టాలను భారతదేశం చేసింది. అయితే మహిళలను రాజకీయంగా ముందుకు తీసుకుపోవటంలో ఇండియా వెనుకబడి ఉంది అని వెల్లడించారు గవర్నర్. మహిళలకు రాజకీయ అవకాశాలు కల్పించటంలో 193 దేశాల్లో 148 వ ర్యాంకులో భారతదేశం ఉంది. మిజోరం వంటి రాష్ట్రాల్లో ఒక్క సభ్యురాలు కూడా అసెంబ్లీలో లేరు. మహిళలకు రాజకీయ అవకాశాలు ఉంటేనే అభివృద్ధి సాధ్యం. రాబోయే రోజుల్లో అమలు కానున్న మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఈ లోటును మారుస్తుంది. ఇది ప్రపంచానికి భారతదేశం గొప్పతనాన్ని చాటి చెప్పనుంది' అని గవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు.

# నాలాలో కొట్టుకుపోయిన బాధిత కుటుంబాలకు రూ. 5లక్షల ఎక్స్ గ్రేషియా

- మొదటి పేజి తరువాయి

చర్యలు తీసుకుంటామని చెప్పారు. పాత ఇళ్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

నాలాల వద్ద ఉండే ప్రజలు వరద ఉధృతి ఎక్కువ ఉంటే జాగ్రత్తగా ఉండాలన్నారు. కొన్ని నిర్మాణాలు నాలాలపై ఉన్నాయని చెప్పారు. అలాంటి వాటితో అందరికీ ప్రమాదమని అన్నారు. ఈ కాలనీ వారికి ఇందిరమ్మ ఇళ్ల పరిశీలిస్తామని చెప్పారు. 145 ఇల్లు నాలా మీద ఉన్నాయని.. మొత్తం రెండు ఎకరాల్లో అనేక ఇళ్లు ఉన్నాయన్నారు. గతంలో అనేక సార్లు నోటీసులు ఇచ్చామని చెప్పారు కలెక్టర్ హరిచందన

హైదరాబాద్ వ్యాప్తంగా నిన్న రాత్రి కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయన్నారు కలెక్టర్ హరి చందన. కొన్ని ప్రాంతాల్లో నాళాల వద్ద ప్రమాదాలు జరిగాయి.. వర్షం ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం.వరద ప్రాంతాల్లో బాధితులకు అన్ని శాఖల అధికారుల సమన్వయంతో సహాయమందిస్తున్నాం..భారీ వర్షం నేపథ్యంలో పరిస్థితి పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రతి గంటకు సమీక్ష నిర్వహిస్తున్నారు.. హైదరాబాదులో నాలాల వద్ద ప్రమాదాలపై రెస్క్యూ బృందాలు గాలింపులు చేపడుతున్నాయి..లోతట్టు ప్రాంతాల్లో నాలాలపై నిర్మించిన ఇళ్లలో ఉండే ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు.. నాలాలపై ఉంటున్న ప్రజలకు ప్రభుత్వమే ఇల్లు నిర్మించే విధంగా అధికారులతో చర్చించి నివేదిక రూపొందిస్తున్నాం. వర్షాల నేపథ్యంలో నాలాల వద్ద ఉంటున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు కలెక్టర్ హరిచందన.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ చర్చలు సఫలం..

- మొదటి పేజి తరువాయి

ప్రైవేట్ కాలేజీలు యథావిధిగా తెరుచుకోనున్నాయి. ఫీజు రీయింబర్స్?మెంట్ పెండింగ్ బకాయిలపై ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు సోమవారం (సెప్టెంబర్ 15) డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డితో భేటీ అయ్యి చర్చించారు. పెండింగ్?లో ఉన్న రూ.12 వందల కోట్ల ఫీజు రీయింబర్స్?మెంట్ నిధులు విడుదల చేయాలని.. పెద్ద మొత్తంలో ఫీజు రీయింబర్స్?మెంట్ బకాయిలు పేరుకుపోవడంతో కాలేజీల నిర్వహణ కష్టతరంగా మారిందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. కాలేజీ యాజమాన్యాల విజ్ఞప్తి మేరకు నిధుల విడుదలకు ప్రభుత్వం అంగీకరించింది. పెండింగ్?లో ఉన్న ఫీజు రీయింబర్స్?మెంట్ బకాయిలను రెండు విడతల్లో విడుదల చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. వచ్చే వారం రోజుల్లో

రూ.600 కోట్లు చెల్లిస్తామన్న ప్రభుత్వం.. దీపావళికి మరో రూ.600 కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చింది. ఫీజు రియింబర్స్మెంట్?పై ప్రభుత్వంతో జరిపిన చర్చలు సఫలం కావడంతో ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు బంద్ నిర్ణయాన్ని విరమించుకున్నాయి. దీంతో సెప్టెంబర్ 16 నుంచి ప్రైవేట్ కాలేజీలు యథావిధిగా నడవనున్నాయి.

### భగ్గుమన్న స్టేషన్‌ఘన్‌పూర్

# రాజకీయం

జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ రాజకీయం వేడెక్కింది. ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యల మధ్య నెలకొన్న విభేదాలు భగ్గుమన్నాయి. జనగామలో ఇటీవల కడియం శ్రీహరిపై రాజయ్య చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకుల నిరసన ప్రదర్శనలు కొనసాగుతున్నాయి. మరోవైపు రైతు పాదయాత్ర చేపట్టిన రాజయ్యను హనుమకొండలోని తన నివాసంలో పోలీసులు సోమవారం ఉదయం 6 నుంచి 9 గంటల వరకు గృహనిర్బంధం చేశారు. అనంతరం రఘునాథపల్లి మండలం కుర్చపల్లిలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు వినయ్‌భాస్కర్, నన్నపునేని నరేందర్‌లతో కలిసి పాదయాత్రను రాజయ్య ప్రారంభించారు. భారత రాష్ట్ర సమితి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వారిని అడ్డుకునేందుకు కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివచ్చారు. 'రాజయ్య గో బ్యాక్' అంటూ ఫ్లెక్సీలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ ఉద్రిక్తత నడుమే పాదయాత్ర కొనసాగింది. ఎమ్మెల్యే పల్లా, మాజీ ఎమ్మెల్యేలు వినయ్‌భాస్కర్, నన్నపునేని నరేందర్‌లు మాట్లాడారు. ఎమ్మెల్యే కడియం పార్టీ ఫిరాయింపుతో రాజకీయ పబ్బం గడుపుతున్నారని, ఆయనకు ప్రజలే రాజకీయ సమాధి కడతారన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో భారత రాష్ట్ర సమితి పోరాటాన్ని కొనసాగిస్తుందన్నారు. మాజీ ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ... భారత రాష్ట్ర సమితి జెండాపై ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్‌లో చేరిన కడియం శ్రీహరి... పదవికి రాజీనామా చేసేంత వరకు ఉపేక్షించేది లేదన్నారు. అంతకుముందు స్టేషన్‌ఘన్‌పూర్ మండలం రాఘవాపూర్‌లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి దిష్టిబొమ్మను దహనం చేసేందుకు భారత రాష్ట్ర సమితి నాయకులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు.

# రూ. 10 కోట్లకు బండి సంజయ్‌పై కేటీఆర్ పరువు నష్టం దావా

- మొదటి పేజి తరువాయి

ట్యాప్ చేశారని ఆరోపించారు. సినిమా వాళ్లు, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ల ఫోన్లు కూడా ట్యాప్ చేశారన్నారు.

గ్రూప్1 పేపర్ లీకేజీ ఆందోళన సమయంలో నా ఫోన్ ట్యాప్ చేసి పోలీసులు ముందుగానే మా ఇంటికి వచ్చారని అన్నారు. గ్రూప్%-%1 పేపర్ లీకేజీ కేసు విచారించిన జడ్జి ఫోన్ కూడా ట్యాప్ చేశారని ఆరోపించారు.పెద్ద వ్యాపారుల ఫోన్లు, జర్నలిస్టులు ఫోన్లు కూడా కూడా ట్యాప్ చేశారని అన్నారు. ఓవైపు ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ జరుగుతుండగా బండి సంజయ్ తనపై ఆరోపణలు చేయడంపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ మేరకు 2025, ఆగస్ట్ 12న బండి సంజయ్?కు లీగల్ నోటీస్ పంపారు కేటీఆర్. ఫోన్ ట్యాపింగ్ కేసులో తనపై చేసిన ఆరోపణలపై 48 గంటల్లో క్షమాపణలు చెప్పాలని.. లేదంటే కోర్టుకు లాగుతానని హెచ్చరించారు. నోటీసులపై బండి సంజయ్ స్పందిచకపోవడంతో కేటీఆర్ న్యాయ పోరాటానికి దిగారు. ఈ మేరకు హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో రూ.10 కోట్ల పరువు నష్టం దావా వేశారు.

# తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం.. సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవం

- మొదటి పేజి తరువాయి

ఈ క్రమంలోనే ఈ ఏడాది.. సెప్టెంబర్ 17వ తేదీన ప్రజా పాలన దినోత్సవం నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అన్ని జిల్లా కేంద్రాల్లో ఆయా జిల్లా ఇంచార్జి మంత్రి జాతీయ జెండా ఎగురవేయాలంటూ సర్క్యులర్ జారీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. సీఎం రేవంత్ రెడ్డి సైతం సెప్టెంబర్ 17వ తేదీన రాష్ట్ర రాజధాని హైదరాబాద్?లో జాతీయ జెండా ఎగరవేయనున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆయన సొంత జిల్లా ఖమ్మంలో జెండా ఆవిష్కరించనున్నారు. మంత్రి వివేక్ మెదక్ జిల్లాలో జెండా ఎగరేయనున్నారు. సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా సెలబ్రేట్ చేస్తుండగా.. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తోంది. ఈ ఏడాది తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్?నాథ్?సింగ్ హాజరై జెండా ఆవిష్కరించనున్నట్లు సమాచారం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సెప్టెంబర్ 17ను జాతీయ సమైక్యతా దినోత్సవంగా నిర్వహించిన విషయం తెలిసిందే.

# కమీషన్లు వచ్చే పనులకే ప్రయారిటీ ఇచ్చిండ్రు

- మొదటి పేజి తరువాయి

ఎక్కడ చూసిన రోడ్లు, డ్రైనేజీ కాలువలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అమృత్ స్కీమ్ పథకం ద్వారా రూ.100 కోట్లతో క్యాతనపల్లి, చెన్నూరు, మందమర్రి మున్సిపాలిటీ ప్రజలకు ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు చేపట్టిన పనులు నత్తనడకన నడుస్తున్నాయన్నారు. పనులు స్పీడప్ చేయాలని అధికారులను ఆదేశించానని చెప్పారు. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా 10 వేల 5 వందల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు.

# సమానత్వం ఉంటే మతం ఎందుకు మారుతారు?

- మొదటి పేజి తరువాయి

హిందూ కమ్యూనిటీలో సమానత్వం ఉంటే ఎవరైనా ఎందుకు వేరే మతంలోకి మారతారు?' అని సీఎం ప్రశ్నించారు. ప్రజల్ని మతం మారమని ఏ రాజకీయ పార్టీ కోరదని, అయినప్పటికీ మత మార్పిడులు జరుగుతున్నాయని, అది వారి హక్కు అని అన్నారు. సమానత్వమే ఉంటే అంటరానితనం ఇంకా ఎందుకు మిగిలి ఉంది?, అంటరానితనాన్ని మనం సృష్టించామా?, ఇస్లాం, క్రైస్తవం, ఇతర ఏ మతాల్లో నైనా అసమానత్వం ఉండొచ్చు. మేము కానీ, బీజేపీ కానీ ఎవర్నీ మతం మారమని కోరం, ప్రజలే మతం మారుతుంటారు, అది వారి హక్కు కూడా అని సిద్ధరామయ్య అన్నారు. ముస్లింలను ప్రశ్నించగలరా?.హిందువులను టార్గెట్ చేస్తూ కర్ణాటక ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యల పై విపక్షాలు మండిపడ్డాయి. కులం, మతం పేరుతో ప్రజలను విభజించేందుకు సిద్ధరామయ్య ప్రయత్నిస్తున్నారని అసెంబ్లీలో విపక్ష నేత ఆర్.అశోక్ విమర్శించారు. అసమానత్వం పై ముస్లింలను సిద్ధరామయ్య ప్రశ్నించగలరా? అని మండిపడ్డారు.

దీనికి ముందు, బెంగళూరు శివాజీనగర్ మెట్రో స్టేషన్ పేరును సెయింట్ మేరీగా మార్చే ఒక ప్రతిపాదనకు సిద్ధరామయ్య ఆమోదం తెలపడం వివాదమైంది. సెయింట్ మేరి బాసిలికా వార్షిక కార్యక్రమంలో పాల్గొన్న సీఎం.. శివాజీనగర్ మెట్రో స్టేషన్ పేరును సెయింట్ మేరీగా మార్చగలమని ఆర్చిబిషప్ పీటర్ మచడోకు హామీ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనను కేంద్రానికి పంపుతామని చెప్పారు. ఈ చర్యను బీజేపీ తీవ్రంగా విమర్శించింది. బుజ్జగింపు రాజకీయాల కోసం మరాఠా వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ ను కాంగ్రెస్ ప్రభుత్వం అవమాన పరుస్తోందని విమర్శించింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ సైతం ఈ చర్యను ఖండించారు.

# మహమ్మద్ ప్రవక్తను స్మరిస్తూ ర్యాలీలో పాల్గొన్న ముస్లిం సోదరులు



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 15. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో
మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుక ఈద్ మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఆదివారం వలిగొండ మండల కేంద్రంలో జామ మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో, ఘనంగా శాంతి ర్యాలీ నిర్వహించారు. స్థానిక జామా మజీద్ నుంచి రాజీవ్ చౌరస్తా వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో పట్టణ ముస్లిం సోదరులు పాల్గొని, నారే తక్బీర్ అల్లాహు అక్బర్, నారే రిసాలత్ యా రసూలుల్లా, అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ధార్మిక పండితులు మహమ్మద్ మస్తాన్ అలీ యాఖూబీ , మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ప్రపంచ మానవాళికి శాంతి సందేశం ఇచ్చారని, ఇస్లాం అనేది శాంతి అని ఆనాడు మహమ్మద్ ప్రవక్త బోధించారని స్పష్టం చేశారు. మస్జిద్ కమిటీ అధ్యక్షులు ఎండి అఖిల్ పాషా
మాట్లాడుతూ, ఇస్లాం మతం కాదని శాంతి సందేశం అని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు శాంతి ద్వారా మతాలకతీతంగా కలిసిమెలిసి జీవించాలని మహమ్మద్ ప్రవక్త సూత్రాలను ప్రతి పౌరులు పాటించాలని ప్రవక్త చూపిన సన్మార్గంలో నడవాలని, ప్రపంచ మానవులకి మహమ్మద్ ప్రవక్త ఆదర్శం అని అన్నారు. యువత వారి అడుగుజాడల్లో ప్రయాణించాలని కోరారు. ఈరోజుల్లో మానవీయత విలువలు కనుమరు అవుతున్నాయని వాటిని రక్షించుకోవాల్సిన బాధ్యత నేటి తరం పైనే ఉందన్నారు. మానవ విలువలను కాపాడి ప్రపంచశాంతికి తోడ్పాటు అందించే విధంగా అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. ర్యాలీకి ముందు జామా మసీదులో జషన్ ఏ మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ప్రవక్త ఆదర్శ జీవిత విశేషాలపై ప్రవక్త చూపిన సన్మార్గాలపై జల్సా కార్యక్రమాన్ని మౌలానా మహమ్మద్ మస్తాన్ అలీ యాఖూబి ఆధ్వర్యంలో వివరించడం జరిగింది. కార్యక్రమాన్ని మజీద్ ఇమామ్ రహమత్ రజా ప్రారంభ సందేశం ఇచ్చారు. ఆయా కార్యక్రమంలో నిర్వాహక కమిటీ సభ్యులు అబ్దుల్ సమాద్ ,ఎండి జిలాని ,ఎండి దాదా ఫక్రుద్దీన్ ,ఎండి ఖుర్షీద్, ఎండి సైదాని,ఎండి అఫ్రోజ్, ఎండి జానీ, మఖసుద్ ఖాన్, ఎండి గౌస్, యూత్ కమిటీ అధ్యక్షులు ఎండి ఫయాజ్, ఎండి ఆజం మహమూద్, అబ్బు.షరీఫ్ ,జునెద్, షఫీ, ఆరిఫ్ ,బాబా ,తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఎప్పుడో?

- కమిషన్ల వద్దకే ఇందిరమ్మ పట్టా పోతుందా?
- ఇదిగో ఇస్తాం అదిగో ఇస్తామంటూ మభ్యపెడుతూన్న దుస్థితి?
- మా మొర ఆలకించే నాయకులే కరువయ్యారూ...



సీ కే న్యూస్ చింతకాని ప్రతినిధి.జి పిచ్చయ్య:చింతకాని మండలం చిన్న మండవ గ్రామంలో మొగిలి నాగేశ్వరరావు ఎస్టి ఎరుకుల కులం కు చెందిన వ్యక్తి ఇతను సాధారణ వ్యవసాయం చేసుకుంటూ కుటుంబ సభ్యుల్ని పోషించుకుంటూ భార్య కొడుకు కూతురుతో జీవనం సాగిస్తారు. ఇతను ఇల్లు పూరి గుడిసె అతను ఆ గుడిసెలో జీవనం సాగిస్తూ ఉంటున్నారు. గత నెల రోజుల విస్తారంగా కురుస్తున్న వర్షం వల్ల అతని పూరి గుడిసె పూర్తిగా ధ్వంసం అయింది మట్టి గోడలు నేలకొరిగాయి.అటువంటి జీవనం సాగిస్తున్న వ్యక్తికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామంటూ నమ్మబలికి పలుమార్లు అతన్ని డాక్యుమెంట్లు పేరిట వినతి పత్రాలు తీసుకున్నారు. అయినా సరే అతనికి ఇల్లు మంజూరు కాకపోవడం అతని తీవ్రంగా కృంగదీసింది. తన కొడుకు పెళ్లయితే వాళ్ళు ఎక్కడ ఉండాలని, ఆలోచిస్తూ తన మనసు తీవ్రంగా ఆలోచనలకు గురిచేసింది. ఒకపక్క తన ఇంటి పరిస్థితి తెలిసి కూడా గ్రామంలో ఉన్న రాజకీయ నాయకులు సైతం తన పరిస్థితిని అర్థం చేసుకోకుండా తమ రాజకీయా, ఆర్థిక లబ్దికోసం అర్హుడైన మొగిలి నాగేశ్వరరావుకు ఇల్లు మంజూరు కాకుండా చేశారని అతను తీవ్ర అవేదనకు గురయ్యారు.
తెలంగాణ ప్రభుత్వం నిరుపేదలైన వాళ్లకి ఇల్లు ఇస్తామంటూ చెప్పారు.కానీ చిన్నమండవ గ్రామంలో రాజకీయ నాయకులు చెప్పిన వాళ్ళకి ఇల్లు వస్తున్నాయి. రాజకీయలకు అతీతంగా ఇల్లు ఇస్తామని చెప్పి అర్హుడైన నిరుపేద వెనకబడిన కులస్తుడు అయిన మొగిలి నాగేశ్వరరావుకు ఇల్లు ఎందుకు ఇవ్వలేదు అని కుటుంబ సభ్యులు ప్రశ్నిస్తున్నారు.గ్రామంలో ఇటువంటి పునరావితమైతే ప్రభుత్వంపై త్రివ్ర వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంది కనుక నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంచండి అని కోరుకుంటున్నా

# భగవాన్‌దాస్ కాలనీలో దసరా మహోత్సవాలు ప్రారంభం.





సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, (సాయి కౌశిక్),సెప్టెంబర్ 15,భద్రాచలం భగవాన్ దాస్ కాలనీ మరియు గోల్డ్ స్మిత్ కాలనీల సంయుక్త కమిటీ ఆధ్వర్యంలో దసరా మహోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.
సోమవారం ఉదయం ముహూర్త పూజ, పాలకర్ర పాతడం వంటి సాంప్రదాయ కార్యక్రమాలు ప్రత్యేక పూజలతో నిర్వహించ బడ్డాయి.
దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మికత, ఐక్యత, భక్తి ఉత్సవాలు సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 04 వరకు భక్తి శ్రద్ధలతో కొనసాగనున్నాయి.
ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, భజనలు, శోభాయాత్రలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భక్తులు, కాలనీవాసులు కుటుంబ సమేతంగా హాజరై దుర్గామాత ఆశీర్వాదాలు పొందాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.
భావనలను పెంపొందించేలా ఉంటాయని వారు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కుంజా ధర్మా, భూక్యా రంగా, ముగడ హరినాథ్, ఎస్కే సిరాజ్, నాగేశ్వరరావు, సుదర్శన్, రామాచారి, సున్నం భూలక్ష్మి, తెల్లం సునీత, స్వరూప, సుశీల, లీలావతి, ప్రియాంక, రమణమ్మ, క్రిష్ణ ప్రియ, భక్తులు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# చెరువును తలపిస్తున్న గోకారం-నేలపట్ల డాంబర్ రోడ్డు.



- మోకాల లోతు గుంతలతో ప్రయాణీకుల ఇక్కట్లు
- వెంటనే మరమత్తులు చేపటాలని కలెక్టర్ కు వినతి.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 15. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోకారం. మోకాల లోతు గుంతలతో పూర్తిగా పాడైపోయి చెరువును తలపిస్తున్న గోకారం-నేలపట్ల డాంబర్ రోడ్డుకు వెంటనే మరమత్తులు చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,శాఖ కార్యదర్శి కవిడే సురేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
సోమవారం రోజున మండల పరిధిలోని గోకారం గ్రామంలో గుంతలమయమైన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హనుమంతు రావు గారికి వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోకారం గ్రామం నుండి రోజు వారీగా హైదరాబాద్ వెళ్లడానికి,పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు వెళ్లడానికి,రెవున్యూ డివిజన్ కేంద్రానికి వెళ్లడానికి ఇదే ప్రధానమైన రోడ్డు కావడం వలన వందలాది మంది ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.అదే విధంగా సుమారు గత 20 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ఈ ఆర్ అండ్ బి రోడ్డు కు ఇప్పటికీ ఎలాంటి మరమత్తు చేపట్టలేదని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే గారి సొంత మండలం కాబట్టి వర్షా కాలంలో పాడైపోయిన రోడ్లు అన్నింటికి మరమత్తులు చేపట్టాలని లేదంటే ప్రజాక్షేత్రంలో ప్రజాహగ్రహానికి గురి కావాల్సి వస్తుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు సిరిపంగి శ్రీరాములు,దేశపాక బాబు,నారి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం.





సీ కె న్యూస్ చింతకాని ప్రతినిధి.జి పిచ్చయ్య: మండల పరిధిలోని నాగులవంచ ఎన్ .ఎస్ .పి క్వార్టర్స్ ఏరియాలో కనకదుర్గమ్మ విగ్రహం ఏర్పాటు కొరకు భూమి పూజ కార్యక్రమం ఏర్పాటు చేసినారు. కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీ నాయకులు హాజరయ్యారు. కార్యక్రమంలో స్థలదాత ఎనిశెట్టివెంకట కృష్ణారావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,మండల టిఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి లచ్చయ్య, మండల కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య,మండల సిపిఎం నాయకులు మునుకుంట్ల సుబ్బారావు, ఆలస్యం రవి ,తోటకూరి వెంకట నరసయ్య, మండల బిజెపి నాయకులు మద్దినేని వెంకటేశ్వరరావు, టిఆర్ఎస్ నాయకులు అంబటి వెంకటి, తోటకూరి చిన్న ,అంబటి సత్యనారాయణ, వంకాయలపాటి శివ ,సిపిఎం నాయకులు రౌతు అప్పారావు, అంబటిలచ్చయ్య, కందర బోయిన కొండలరావు, గ్రామ పెద్దలు కొమ్మినేని వెంకటేశ్వరరావు,కందిమల్ల పుల్లయ్య ,కేమా వెంకటేశ్వర్లు, అయినాల నాగేశ్వరరావు, కన్నీటి లెనిన్, రొయ్యల వెంకట నరసయ్య ,జల్లా కోటేశ్వరరావు, ఉల్లి కృష్ణమాచార్యులు, పురోహితుడు రాళ్ల బండి వెంకటరమణ శాస్త్రితదితరులు హాజరయ్యారు.

# ఎన్ కె ఎంటర్ ప్రైజెస్ హెూమ్ ను, ప్రారంభించిన, పాస్టర్ అక్కం రాజశేఖర్



సెప్టెంబర్ 15 (సీ కే న్యూస్) చేగుంట: చేగుంట మండల కేంద్రంలో సోమవారం నాడు ఎన్.కె ఎంటర్ప్రైజెస్ హెూమ్ నీడ్స్ షోరూమ్ ప్రారంభించిన సంఘం కాపరి పాస్టర్స్ రాజశేఖర్, కరుణాకర్ ఓభల్లోజు, బాబు, సత్యానందం, యెషయా, నతనియేల్, థామస్, జకర్య ఈ సందర్భంగా దైవజనులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఎన్ కే హెూమ్స్ ను ప్రారంభించారు, మరియు చేగుంట మండల్ మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ చేగుంట పట్టణ మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, అనంతరం షాప్ యాజమాన్యనీ నరేష్,కవిత కుటుంబాన్ని దైవజనులు దీవించారు, అనంతరం మీడియా సమావేశంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్, సంఘ సేవకులు పరంజ్యోతి, మాట్లాడుతూ చేగుంట పట్టణ కేంద్రంలో ఇప్పటివరకు ఇలాంటి అతిపెద్ద షోరూం ప్రారంభించడం సంతోషకరం ఇప్పటివరకు లేకపోవడం వల్ల పట్టణ ప్రజలు దూర ప్రదేశాలకు వెళ్లి తీసుకోవాల్సిన అవసరం ఉండేది, కానీ ఇప్పుడు ఈ ఇక్కడి ప్రజలకు దూర ప్రదేశాలకు వెళ్లకుండా అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. మన చేగుంట పట్టణంలో ప్రారంభించడం ఆనంద దాయకమని అన్నారు, అనంతరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో, మండల్ మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్, చేగుంట పట్టణ మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ అయిత రఘురాములు, సంఘ సేవకులు అయిత పరంజ్యోతి,కాంగ్రెస్ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, బుడ్డ భాగ్యరాజ్, సంద్రుగు శ్రీకాంత్, సంద్రుగు సతీష్, అన్నం రవి, సంద్రుగు రాజు, కొండి శ్రీనివాస్, ప్రభు, జాన్ పాల్, సిద్దిరాములు, సుధాకర్,వివిధ సంఘ కాపరులు, పోలంపల్లి సీయోను ప్రార్థన మందిర సంఘ సభ్యులు, లాజర్, ఇస్సాకు, పౌలు, రమేష్, గోపి, రాజు, తదితరులు పాల్గొన్నారు,

# అనంతసాగర్ గ్రామంలోబిఆర్ఎస్ పార్టీ నుండి 200 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరిక


- డీప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ నుండి 200 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలోకి చేరిక
- నందిని విక్రమార్క కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు





సీ కే న్యూస్ చింతకాని ప్రతినిధి.జి పిచ్చయ్య
ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ,మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు పాల్గొన్నారుమధిర నియోజకవర్గం చింతకాని మండలం అనంతసాగర్ గ్రామంలో రాత్రి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు అద్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా డీప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క హాజరయ్యారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నుండి 200 కుటుంబాలు నందిని విక్రమార్క చేతుల మీదుగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు వారితో పాటు వివిధ హెూదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## మధిర నియోజకవర్గ ఎర్రుపాలెం మండలం అభివృద్ధి కొరకు 16 కోట్ల 40 లక్షల నిధులు మంజూరు చేసిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.


TRIBAL WELFARE DEPARTMENT – Providing BT roads connectivity to un-connected ST habitations - Administrative Sanction for an amount of Rs.465.55 Crore - Accorded.

TRIBAL WELFARE (Bud.&Edn.) DEPARTMENT

G.O.Rt.No.240 Dated: 30.08.2025. Read:

From the Superintending Engineer, O/o Chief Engineer, TW, TG, Hyderabad, Letter No.AEE1/ DEE1/Road Action Plan/2024-25, Dt.04.03.2025 & 18.08.2025.

ORDER:

In letter read above, the Superintending Engineer (TW), O/o Chief Engineer, TW, TG, Hyderabad has requested the Government for sanction of (203) BT road works with an amount of Rs. 465.55 Crore (Rupees Four hundred Sixty Five crores Firfty Five lakhs only) under Road infrastructure in (11) districts of (03) ITDAs.

2. Government, after careful examination of the matter, hereby accord administrative sanction for providing (203) BT road works at an amount of Rs. 465.55 Crore (Rupees Four hundred Sixty Five crores Firfty Five lakhs only) under Road infrastructure in (11) districts of (03) ITDAs. The work shall be executed by the Tribal Welfare Engineering Department. The work-wise details are shown in annexure appended to this order.

3. The expenditure sanctioned in Para-(2) above shall be met from the HoA: Road infrastructure in (11) districts of (3) ITDAs - 4225-02-800-25-15-530/531.

4. The O/o Chief Engineer, Tribal Welfare, Hyderabad, before grounding the works, shall verify for confirmation that the works sanctioned in Para-(2) above are not already sanctioned/ grounded/semi-finished, under any other grants or by any other department. Any discrepancy noticed should be brought to the notice of the Government immediately. If such work as sanctioned in this GO are already grounded etc., it may be deemed to have been cancelled automatically and same be informed to the Government immediately for taking further necessary action. Any deviation from the above instructions will be dealt with severely. The works shall be taken-up, as per the rules in force.

5. The O/o Chief Engineer, Tribal Welfare, Hyderabad shall take further necessary action accordingly in the matter.

6. This order issues with the concurrence of Finance (STSDF) Department vide their U.O. No.3151121-A/74/STSDF/2025, dated 20.06.2025.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

Dr.V.S.ALAGU VARSINI
SECRETARY TO GOVERNMENT (FAC)

To
The O/o Chief Engineer, Tribal Welfare, Hyderabad
The Director of Works & Accounts, Telangana State, Hyderabad.
The Accountant General, T.S., Hyderabad.
Copy to:-
The PS to the Hon'ble Minister(TW).
The PS to OSD to Chief Minister
The PS to Special Chief Secretary, Finance Department
The PA to Secretary to Government (TW).
The Finance (STSDF) Department.
SF/SC

//FORWARDED:: BY ORDER//
SECTION OFFICER

సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి .జి పిచ్చయ్య:మధిర నియోజవర్గం ఎర్రుపాలెం మండల అభివృద్ధి దిశగా మరొక కీలక ముందడుగుగా, ట్రైబల్ వెల్ఫేర్ శాఖ నుండి బీటీ రోడ్ల నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు మొత్తం రూ.16 కోట్ల 40 లక్షల నిధులను మంజూరు చేశార.
ఈ నిధులతో నిర్మించబడబోయే రహదారులు:
పెద్ద గోపవరం – బంజార రహదారి : రూ.60 లక్షలు
కొత్త గోపవరం – బంజార రహదారి : రూ.9 కోట్లు
జమలాపురం – రామపురం రహదారి : రూ.6 కోట్లు 80 లక్షలు
మండలంలో గ్రామీణ రవాణా సౌకర్యాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన అనుసంధానం కల్పించేందుకు ఈ బీటీ రహదారుల నిర్మాణం తోడ్పడనుంది.
మండల ప్రజల తరఫున ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

# వికలాంగుల వేతనలు పెంచాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో, ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేత




**సెప్టెంబర్ 15 (సీ కే న్యూస్) చేగుంట**:చేగుంట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, వి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహించారు

చేగుంట గాంధీ చౌరస్తా నుండి ర్యాలీగా వెళ్లి తాసిల్దార్ కి మెమోరడం ఇవ్వడం జరిగింది . ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ నాయకులు మాట్లాడుతూ వికలాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 20 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు పింఛన్లు పెంచలేదు. వికలాంగులకు 4000 నుండి 6000 పెస్తామన్నారు పెంచలేరు. వితంతువులకు,బీడీ కార్మికులకు,వృద్ధులకు 2000 నుండి 4000 ఇస్తామని చెప్పారు. ఇప్పటివరకు ఇవ్వలేదు ఇచ్చిన మాట నిలబట్టుకోలేదు కాంగ్రెస్ ప్రభుత్వం. ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు త్వరగా అమలుపరచాలి లేకుంటే పెద్ద ఎత్తున ర్యాలీలు ధర్నాలు చేస్తామని హెచ్చరించడం జరిగినది. తాసిల్దార్ మాట్లాడుతూ మీరు ఇచ్చిన ఈ మెమోరడంను తప్పక పై అధికారులకు పంపిస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో వి హె పి ఎస్ మండల అధ్యక్షుడు నడిగోప్ప నాగార్జున, ఉప అధ్యక్షుడు చిట్టపురం దేవ స్వామి, కార్యదర్శి ఎర్ర నరసింహులు, ప్రధాన కార్యదర్శి కూతురు ఎల్లం, సలహాదారులు భావోతు భీమ, వికలంగుల హకుల పొరటసమీతి కి మద్దతుగ ఎమ్మర్పిఎస్ చేగుంట మండల అద్యక్షులు కొలుపుల రామస్వామి మాదిగ. మండల కొషద్దికారి బక్క సాయిబాబా.ప్రచార కర్యదర్షి గూని శ్రీను.సలహా దరుడు కొన్మండ శంకర్. ఉపాద్యక్షుడు నీల రాములు. జిల్లా నాయకులు అశోక్. పట్నం బలనర్సంలు.మాసని శివరాజ్. యపార్ల నర్సింలు. టిస్వామి.ఎస్ పొచ్చయ.ఇరపట్నం ఎల్లం. యాదగిరి తదితరులుమండల నాయకులు పాల్గొనడం జరిగింది.

# వికలాంగులకు వేతనాలు పెంచాలని మండల తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య :**చింతకాని మండలం తాసిల్దార్ తహసిల్దార్ కార్యాలయం గేటు మూసి గంటసేపు బైటా ఇచ్చిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి విహెచ్పిఎస్ అనుబంధ సంఘాలు


పద్మశ్రీ మందకృష్ణ మాదిగా ఆదేశం మేరకు

ఈరోజు ఉదయం 11 గంటలకు వృద్ధులు వితంతువులు బీడీ నేత గీత ఆసరా చేయుత పెన్షన్ దారులకు 2000 నుంచి 4000 కి వికలాంగులకు 4000 నుంచి 6000 కి పెన్షన్ వెంటనే పెంచాలని లేకపోతే అధికారుల నుంచి వెంటనే దిగిపోవాలని డిమాండ్ చేస్తూ మండల తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించడం జరిగింది

ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు డాక్టర్ వెంకటేశ్వర్లు, కొమ్ము జాన్ రాజు, జొన్నలగడ్డ పుల్లారావు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిర్రా ఉపేందర్ మాదిగ

చాట్ల రాజేష్ ......వృద్ధులు వికలాంగులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

# పందిళ్ళపల్లి సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలన్నింటిని యధావిధిగా ఖమ్మం డివిజన్లోనే కొనసాగించాలి - తేలుకుంట్ల శ్రీనివాసరావు



**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య :**చింతకాని మండలం లోని నాగులవంచ చింతకాని కోడుమూరు పందిళ్ళపల్లి సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలన్నింటిని యధావిధిగా ఖమ్మం డివిజన్లోనే కొనసాగించాలని

సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ కి చింతకాని మండల టిడిపి అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు న నక రామారావు లు మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈ గ్రామాలన్నింటినీ మధిర డివిజన్లో కలపటం వల్ల మండలంలోని ప్రజలకు రైతులకు విద్యుత్ వినియోగదారులకు సుమారు 50 కిలోమీటర్ల దూరం వెళ్లి డివిజన్ లో పనిచేయించుకోవాలి కాబట్టి ప్రజలకు తీవ్ర సౌకర్యం గా ఉంటుంది మరియు మధిరకు రవాణా సౌకర్యం లేదని ఎప్పటిలాగానే మండల ప్రజలకు అతి సమీపంలో ఉన్న ఖమ్మంలో యధా విధంగా డివిజన్ కార్యాలయాన్ని కొనసాగించాలని వారు కలెక్టర్ ని కోరుతున్నారు

# ఇంజనీర్స్ డే సందర్భంగా గణిత ఉపాధ్యాయులకు సన్మానం



**పలమనేరు,సెప్టెంబర్ 15 సి కె న్యూస్:**మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం ఇంజనీర్స్ డే ను చిత్తూరు విజయం డిగ్రీ కళాశాల నందు ఘనంగా జరిపారు. ఎం.వి.కేశవరెడ్డి స్మారక ఫౌండేషన్ అధ్వర్యంలో గణితంలో విశేషమైన అనుభవం కలిగి వృతిపట్ల గౌరవం, నిబద్ధతతను గుర్తించి ప్రభుత్వం వారిచే “ఉత్తమ ఉపాధ్యాయులు”గా గుర్తింపు పొందిన ప్రధానోపాధ్యాయులు, గణిత శాస్త్రం ఉపాధ్యాయులను ఏ. పి.మ్యాథ్స్ ఫోరమ్ మరియు జె.వి.వి,జె.సి.ఐ చిత్తూరు శాఖ లు సంయుక్త నిర్వహణలో సన్మాన సత్కార కార్యక్రమాలు నిర్వహి%శి%చారు.ఇందులో భాగంగా ఇటీవల టీచర్స్ డే సందర్భంగా గంగవరం మండలం జిఎల్ఎస్ ఫారం జడ్పీ హైస్కూల్ లో పనిచేస్తున్న గణిత ఉపాధ్యాయిని ఆర్.రమ ను నిర్వాహకులు సత్కరించారు.సమావేశంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ.....భారత దేశ మొట్టమొదటి ఇంజనీర్ ప్రఖ్యాత మోక్షగుండం విశ్వేశ్వరయ్య దేశానికి చేసిన సేవలను కొనియాడారు.ప్రత్యేక గుర్తింపు పొందిన గణిత శాస్త్రం ఉపాధ్యాయులను ఈ సందర్భంగా పూతలపట్టు శాసన సభ్యులు ప్రత్యేకించి అభినందనలు తెలిపారు.ముఖ్య వక్త తూర్పు రాయలసీమ మాజీ ఎంఎల్సీ విఠపు బాలసుబ్రమణ్యం హాజరయ్యారు.పలువురు ఎం ఈ ఓ లు,హెచ్ ఎం లను కూడా సన్మానించారు.ఇంకనూ రాష్ట్ర మ్యాథ్స్ ఫోరమ్ ఉపాధ్యక్షులు అరుణ శివప్రసాద్,చిత్తూరు జిల్లా అధ్యక్షులు ఎం.చంద్రమ నాయుడు, ఎం వి కె ఫౌండేషన్ తరపున శ్రీధర్ రెడ్డి, పాపుదేశి ఫౌండేషన్ వ్యవస్థాపకులు జయంతి, జె.వి.వి.తరపున యుగంధర్,గిరిధర్ మూర్తి,అపోలో ఆర్కిటెక్చర్ జయప్రకాష్,పార్థసారథి నాయుడులు హాజరయ్యారు.

# దశదినకర్మకు హాజరైన తుంబూరు దయాకర్ రెడ్డి, డా. కోట రాంబాబు





**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య:**

బోనకల్ మండలం రావినూతల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ రాములు నాయక్ తండ్రి ఇటీవలె అకాల మరణం పొందగా వారి దశదినకర్మకు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా కోట రాంబాబు హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించారు. వారి మృతికి గల వివరాల అడిగి తెలుసుకొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయం అందించారు.....

ఈ కార్యక్రమంలో టిపిసి సభ్యులు ముమ్మినేని కృష్ణ, భూక్య సైదా నాయక్, భాగం నాగేశ్వరరావు, గొడుగు కృష్ణ, బంధం తిరుపతిరావు, గణపవరపు వెంకటేశ్వర్లు, అహరోన్ తదితరులు పాల్గొన్నారు

# జాతీయ మానవ హక్కులసంఘం ఆత్మకూరు ఎం చైర్మన్ గా నోముల రవీందర్ రెడ్డిని జిల్లా అధ్యక్షులు ఎల్లంల శ్రీధర్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూరు మండల పరిధిలోని తిమ్మాపూరం గ్రామానికి చెందిన నోముల రవిందర్ రెడ్డిను

జాతీయ మానవ హక్కుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల చైర్మన్ గా నియమిస్తూ జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు యేల్లంల శ్రీధర్ రెడ్డి ఆత్మకూరు(ఎం)లో నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నోముల రవిందర్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షులు ఎండి యాసీన్ కి , రాష్ట్ర అధ్యక్షులు బద్దిపడిగా శ్రీనివాస్ రెడ్డికి , జిల్లా అధ్యక్షులు యెల్లంల శ్రీధర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . భారత దేశంలో మానవ హక్కులను పరిరక్షించడానికి ఏర్పాటైన సంఘమే మానవ హక్కుల సంఘం అని అన్నారు . ప్రజలకు సంపూర్ణ రక్షణ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలని కోరారు . జిల్లాలో మానవ హక్కుల సంఘం బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్ మన్నె పద్మారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు,రామన్నపేట మండల చైర్మన్ దాసరి బుచ్చిరెడ్డి,జిల్లా నాయకులు పల్ల జితేందర్ రెడ్డి, దేవిరెడ్డి సత్తిరెడ్డి, గుర్రం మల్లేష్,నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం సానుభూతి పరురాలు మృతి...



**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య :**మండల పరిధిలోని కోదుమూరు గ్రామానికి చెందిన దంతాల సీతమ్మ 55 సంవత్సరాలు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు ఆమె మృతదేహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ పార్టీ జెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు వారు మాట్లాడుతూ సీతమ్మ బ్రతికినంత కాలం పార్టీతో ఉన్నారని ఏ కార్యక్రమాలు జరిగినా ముందుండి పాల్గొనేవారు వారి కుటుంబం ఇప్పటివరకు పార్టీని అంటి పెట్టుకున్నారని ఆమె అకాల మరణం పార్టీకి ఎంతో తీరని లోటుగా భావిస్తున్నామన్నారు వారి కుటుంబానికి సిపిఎం పార్టీ ఎప్పుడు అండదండలుగా ఉంటుందని వారి కుటుంబానికి తెలిపారు కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రాచబంటి రాము శాఖ సెక్రెటరీ నక్కన బోయిన శాంతారావు సీనియర్ నాయకులు తిగుళ్ల నాగులు మాదినేని రవి బందెల కళ్యాణ్ చిట్టి మోదు చిన్న లింగయ్య భయ్యా బాలాజీ శ్రీను పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# జన రంజకంగా ఉట్ల పండుగ.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య**

మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో గడివి సెంటర్ నందు యాదవ సోదరుల ఆధ్వర్యంలో ఘనంగా ఉట్ల పండుగను నిర్వహించారు .

మూడు మట్టి కుండలను పగల కొట్టుట కొరకు అనేక రకాల ప్రయత్నాలు యాదవులు చేస్తుండగా, గ్రామస్తులు వారిని నిలవరించుతూ వారు ఉట్ల కొట్టకుండా రంగు నీటిని చెవులలో, కళ్ళలో కొట్టుసున్నటువంటి సంఘటనలు గ్రామస్తుల్ని అబ్బురుపరిచినాయి. మూడు మట్టి కుండలను

కొట్టిన తర్వాత ఎత్తుగా ఉన్న స్తంభాన్ని ఎక్కటానికి యాదవులు ప్రయత్నాలు చేస్తుంటే, గ్రామస్తులు వారు పైకి ఎక్కకుండా క్రిందకు పడే విధంగా ప్రయత్నాలు చేస్తుంటారు .చివరకు వారు స్తంభాన్ని ఎక్కి అక్కడ ఉన్నటువంటి వాటిని తీసుకొని క్రిందకు వస్తారు .ఇది ప్రతి సంవత్సరం జరిగే సాంప్రదాయం. అంతకుముందు యాదవులు కోదండ రామాలయంలో పూజలు నిర్వహించారు.



## ప్రజా వాణి సమస్యలను వెంటనే పరిష్కరించాలి ... తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య:**ప్రజా సమస్యలు పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చింతకాని తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు... మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి లో మూడు దరఖాస్తులు వచ్చాయని తెలిపారు ..

1)పెన్షన్ ఇప్పించాలని ఒక దరఖాస్తు..

2) కరెంట్ మీటర్ ఇప్పించాలని

3) తాను నివాసం ఉండే గుడిసె కాలిపోయిందని ఆదుకోవాలని

ప్రజావాణిలో మూడు అర్జీలు వచ్చినట్లు తాసిల్దార్ తెలిపారు.. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు...

# ప్రభుత్వం నన్ను గుర్తించండి

- సైకిల్ పై ప్రయాణం ఆగదు
- గుడిసె కాలిపోయింది ఆదుకోండి
- టికెట్ డబ్బులు లేని పరిస్థితిలో సైకిల్ పై ప్రయాణం
- ప్రజావాణి కార్యక్రమం ఫిర్యాదుకు
- చిన్నమండవ నుంచి చింతకాని మండల కేంద్రంలోనికి సైకిల్ పైన



**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య :**చింతకాని మండలం చిన్న మండవ గ్రామానికి చెందిన కాసిమాల గురవయ్య గుడిసెలో నివాసం ఉండేవాడు గత పది రోజుల క్రితం ఆ గుడిసె పూర్తిగా కాలిపోయింది... రాత్రి సమయంలో పక్కింటి వారు మంటలను గుర్తించి తనను బ్రతికించారని తెలిపారు... ఏటీఎం ,ఆధార్ కార్డ్ , బ్యాంకు బుక్ గ్యాస్ బండ , గిన్నెలు ,20 వేల రూపాయలు పూర్తిగా మంటలో కాలిపోయాని బాధితుడు తెలిపాడు... ఈరోజు ప్రజావాణి కార్యక్రమానికి మండల అధికారులకు తెలియజేయటానికి వచ్చానని నాకు చార్జి కూడా డబ్బులు లేకపోవడం వలన చిన్నమండవ గ్రామం నుంచి చింతకాని మండల కేంద్రానికి సైకిల్ పై రావడం జరిగిందని తెలియజేశాడు... అధికారులు స్పందించి నాకు న్యాయం చేయగలరని బాధితుడు గురవయ్య కోరుతున్నాడు...

# గ్రామపాలనాధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- నిస్వార్ధంగా పనిచేస్తూ ప్రజలకు విశిష్ట సేవలు అందించాలి
- కలెక్టరేట్ నందు గ్రామ పరిపాలనా అధికారులకు పోస్టింగ్ ఆర్డర్ లు అందజేసిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, సెప్టెంబర్-15:**నిస్వార్ధంగా పనిచేస్తూ ప్రజలకు విశిష్ట సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్, నూతనంగా నియమించిన గ్రామ పరిపాలన అధికారులకు సోమవారం పోస్టింగ్ ఆర్డర్ లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థను గ్రామ స్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రభుత్వం గ్రామాల్లో గ్రామ పరిపాలనా అధికారులను నియమించిందని తెలిపారు. జిల్లాలో 299 క్లస్టర్ లకు గాను 252 మంది అర్హులైన వారికి మెరిట్ ప్రకారం వారి స్వంత మండలం మినహాయించి, ఇతర ప్రదేశాల్లో ప్రభుత్వ నిబంధనల మేరకు గ్రామ పరిపాలన అధికారులుగా పోస్టింగు ఇచ్చినట్లు తెలిపారు. గ్రామ పాలన అధికారులు భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన నూతన రెవెన్యూ చట్టం భూ భారతి ను పటిష్టంగా అమలు చేసేందుకు బాధ్యతతో పనిచేయాలని అన్నారు. ప్రజల భూ సమస్యల పరిష్కారం పట్ల, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని, ఉత్తమ సేవలతో రెవెన్యూ శాఖకు, జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ శాఖ ప్రభుత్వంలో చాలా కీలకమని ప్రభుత్వ భూముల సంరక్షణ, ప్రైవేటు, పట్టా భూముల నిర్వహణ, ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్ల జారీ వంటి అనేక కీలక బాధ్యతలు మన వద్ద ఉంటాయని, నిబంధనల ప్రకారం ప్రజలకు మెరుగైన సేవలు సకాలంలో అందించాలని, ఎక్కడ అవకతవకలకు పాల్పడడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సిటిజన్ చార్ట్ ప్రకారం ప్రజలకు సకాలంలో సేవలు అందేలా చూడాలని, క్షేత్రస్థాయిలో గ్రామ పాలన అధికారులను నిరంతరం పర్యవేక్షిస్తామని అన్నారు. నేడు నియామక పత్రాలు పొందుతున్న అభ్యర్థులు వెంటనే విధులలో చేరాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సంఘం జిల్లా అధ్యక్షులు, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో కారుమంచి శ్రీనివాసరావు, నూతన గ్రామ పరిపాలన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు....

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, సెప్టెంబర్ 15:**ఓపెన్ స్కూల్ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. కలెక్టరేట్ లో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షల నిర్వహణపై సోమవారం సంబంధిత అధికారులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ సెప్టెంబర్ 22 నుంచి సెప్టెంబర్ 28 వరకు జరిగే తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఎస్.ఎస్.సి., ఇంటర్ పరీక్షల నిర్వహణకు ఖమ్మం జిల్లాలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీరు సరఫరా, కనీస మౌళిక సదుపాయాల కల్పన చేయాన్నారు.ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ గర్ల్స్ హై స్కూల్ నందు 287 మంది అభ్యర్థులకు ఓపెన్ ఎస్.ఎస్.సి. పరీక్షలు, రిక్కాబజార్ లోని జి.హెచ్.ఎస్. నందు 254 మంది అభ్యర్థులకు ఓపెన్ ఇంటర్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.ఎన్.ఎస్. సెక్షన్ పెట్టాలని, సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని అన్నారు. ప్రశ్న పత్రాల తరలింపుకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు ఉండాలని, ఏఎన్ఎంలతో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా బస్సులు నడిచేలా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి, జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి కె. రవిబాబు, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ అధికారి మంగపతి రావు, పోలీస్, మునిసిపల్, పోస్టల్, విద్యుత్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి....

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, సెప్టెంబర్ 15:**ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అన్నారు. ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా సమాధానం అందించాలని, మన పరిధిలో ఉన్న వాటికి సంబంధించి పనిని వెంటనే పూర్తి చేయాలని, మనం చేయలేని పక్షంలో దానికి గల కారణాలను, నిబంధనల వివరాలను తెలుపుతూ లేఖ రాయాలని కలెక్టర్ సూచించారు. వార్తా పత్రికలలో ప్రచురితమయ్యే వ్యతిరేక వార్తలపై క్షేత్రస్థాయిలో తీసుకున్న చర్యల వివరాలు అందించాలని, దీనిపై డిఆర్ఓ సమీక్ష చేయాలని అన్నారు. ఈఈ హౌసింగ్, డిఆర్డిఓ, డిపిఓ, డి.ఎం.హెచ్.ఓ, వివిధ శాఖల వద్ద పత్రికలలో వచ్చిన వ్యతిరేక వార్తలపై తీసుకున్న చర్యలకు సంబంధించిన రిపోర్ట్ పెండింగ్ ఉన్నదని, వీటిని సకాలంలో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. గన్నవరం క్రాస్ రోడ్ లో గల రెబ్బవరం బస్టాండ్ ను ఆక్రమించారని, ఇట్టి ఆక్రమణలు తొలగించి బస్టాండ్ పునరుద్ధరించి ప్రయాణికులకు భరోసా కల్పిస్తూ చర్యలు తీసుకోవాలని కోరుతూ వైరా మండలం రెబ్బవరం, కొండకొడిమ, ఖానాపురం, గన్నవరం గ్రామాలకు చెందిన ప్రజలు దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వైరా మండలానికి చెందిన ఎస్. విద్యాసాగర్ సెమీ ఆర్ఫన్ స్టూడెంట్ కు ఎస్సి గురుకులంలో ఏడవ తరగతి సీట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్.సి.ఓ. కు రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వేంసూరు మండలం కందుకూరు రెవెన్యూ గ్రామ రైతులు తాము వరుణ్ అగ్రిటెక్ కంపెనీ వారి బిపిటి 2782 వరి విత్తనాలు కొనుగోలు చేసి వరి పంట సాగు చేశామని, ఎకరానికి 25 వేల చొప్పున ఖర్చు అయిందని, కల్తీ విత్తనాలు రావడం వల్ల తమ శ్రమ వృధా అయ్యిందని, కల్తీ విత్తనాలు విక్రయించిన వరుణ్ అగ్రిటెక్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి రాస్తూ విచారణ చేసి వెంటనే తగుచర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ డైలీ వేజ్, కాంటింజెంట్, పార్ట్ టైం వర్కర్స్ యూనియన్ జె.ఏ.సి. తరపున తమకు పాత పద్ధతిలో జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు, పెండింగ్ వేతనాలు చెల్లించుటకు దరఖాస్తు సమర్పించగా పి.ఓ. ఐటిడిఏ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బోనకల్ మండలం ఆళ్ళపాడు గ్రామానికి చెందిన మరీదు శ్రీను తనకు వచ్చే దివ్యాంగుల పెన్షన్ 3 సంవత్సరాలుగా ఆగిపోయిందని, తనకు పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఆర్డీవో కు రాస్తూ తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్. నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి...

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2002 పై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, సెప్టెంబర్-15:** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్.) నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2002 పై జిల్లా కలెక్టర్లతో, రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ జాబితా సవరణలకు 20 నుంచి 25 సంవత్సరాలకు ఒకసారి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్.) చేయడం జరుగుతుందని, రాష్ట్రంలో 2002 లో ఎస్.ఐ.ఆర్. చేయడం జరిగిందని అన్నారు. ఎస్.ఐ.ఆర్. నిర్వహణపై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. వీసి అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులతో మాట్లాడుతూ 2002 ఎస్.ఐ.ఆర్. తరువాత ఓటు హక్కు సంక్రమించిన ప్రతి ఒక్కరి వివరాలు ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే సమస్యల పరిష్కారానికి కృషి..




- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- హైవే నిర్మాణ పనులను రైతులు అడ్డుకోవద్దు
- గ్రీన్ ఫీల్డ్ హైవే భూ సేకరణ సమస్యలపై సత్తుపల్లి ఎమ్మెల్యేతో కలిసి సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, సెప్టెంబర్-15:**గ్రీన్ ఫీల్డ్ హైవే కు సంబంధించిన రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే భూ సేకరణ సమస్యలపై సంబంధిత వేంసూరు, సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండల రైతులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సత్తుపల్లి ఎమ్మెల్యే సూచనల మేరకు దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హై వే కు సంబంధించి రైతుల సమస్యలను నోట్ చేసుకోవడం జరిగిందని, జిల్లా స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా చూడాలని, రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు.గ్రీన్ ఫీల్డ్ హైవే వద్ద సర్వీస్ రోడ్డు డిమాండ్ ను జాతీయ రహదారుల అధికారుల దృష్టికి తీసుకొని వెళ్తానని, హైవే వద్ద ఉన్న డ్రెయిన్స్ సామర్థ్యం పెంచేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.భూ సేకరణ సంబంధించి రేట్ ను తన పరిధి మేరకు ఆర్బిట్రేషన్ లో మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. రైతులకు అన్యాయం చేయాలని ఉద్దేశం ప్రభుత్వానికి లేదని, జాతీయ రహదారి రావడం వల్ల మన భూముల విలువ పెరుగుతుందని అన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను ధర్నాలతో అడ్డుకోవద్దని కలెక్టర్ కోరారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా నిబంధనల మేరకు న్యాయం చేసేందుకు తాను కృషి చేస్తానని అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో ఉన్న 40 కి.మీ. కొత్త గ్రీన్ ఫీల్డ్ హైవే కు తప్పనిసరిగా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు బ్రిడ్జి, సర్వీస్ రోడ్డు ఉండాలని, లేని పక్షంలో రైతులకు చాలా ఇబ్బందులు వస్తాయని, వరదల సమయంలో నీరు పొలాలకు వెళ్లడం వల్ల ఆర్థికంగా కూడా రైతులు నష్టపోతారని, వీరికి తగిన న్యాయం చేయాలని అన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే వద్ద సర్వీస్ రోడ్డు వేయడంతో పాటు డ్రైనేజీ వ్యవస్థను పటిష్టంగా చేయాలన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం జరుగుతున్న ప్రాంతాలలో రోడ్ల విధ్వంసం జరిగిందని అక్కడ పునరుద్ధరణ పనులు చేపట్టాలని కోరారు. సమావేశంలో పాల్గొన్న రైతులు మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ వల్ల రైతులకు వ్యవసాయం చేయడం సాధ్యం కావడం లేదని, ఉపాధి అవకాశాలు కోల్పోతున్నామని అన్నారు. హైవే నిర్మాణ సమయంలో ఇచ్చిన మాట ప్రకారం సర్వీస్ రోడ్డు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో నేషనల్ హై వే పి.డి. దివ్య, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మీడియా ప్రతినిధిపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి

- పోలీస్లు ప్రజాస్వామికంగా వ్యవహరించాలి
- పోలీస్ కమీషనర్కు వినతిపత్రం అందజేసిన తాతా మధు, సండ్ర వెంకటవీరయ్య



**సి కె న్యూస్ ప్రతినిధి:**ఉమ్మడి ఖమ్మం జిల్లా టీ న్యూస్ ప్రతినిధి సాంబశివరావుపై నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేయాలని, పోలీస్ వ్యవస్థ ప్రజాస్వామికంగా వ్యవహారంచాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎంఎల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎంఎల్ఎ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సండ్ర వెంకటవీరయ్యలు పోలీస్ కమీషనర్ సునిల్ దత్తు కోరారు. ఈ మేరకు సోమవారం రాత్రి ఖమ్మం నగరంలోని ఆయన కార్యాలయంలో కలి.. వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కొణిజర్లలో రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్న దృశ్యాలను మీడియా ప్రతినిధి తన విధుల్లో భాగంగా వ్యవరిస్తే ఆ విషయా తప్పుదోవ పట్టించి కావాలనే విలేకరులపై తప్పుడు కేసులు నమోదు చేశారన్నారు. వాటిని వెంటనే ఎత్తివేయాలని, మీడియా స్వేచ్ఛను కాపాడాలని వారు కోరారు. కార్యక్రమంలో సీపీని కలిసిన వారిలో బిఆర్ఎస్. లీ సెల్ బిచ్చాల తిరుమలరావు, ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, భాషభోయిన వీరన్న, ఉన్నం బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

## ఆ క్షణం ఆగితే..

'అలా చేసి ఉండకపోతే బాగుండేది'. ఆత్మహత్యకు పాల్పడి, అదృష్టవశాత్తూ ప్రాణాలతో బయటపడిన వారి నోటి నుంచి వచ్చే మొదటి మాట ఇదే. తాము చేసిన పనికి చింతించే వాళ్లే ఎక్కువ. ఆ క్షణం ఆగి, కాసేపు వివేచనతో ఆలోచించగలిగితే బలవన్మరణాలు చాలావరకూ తగ్గుతాయనటంలో సందేహం లేదు.

ఉన్నది ఒక్కటే జీవితం. ఏం సాధించినా అందులోనే. అలాంటి అమూల్యమైన జీవితాన్ని క్షణికావేశంలో చేజేతులా కాల్చుకుంటే? కథ అక్కడితోనే సమాప్తమవుతుంది! తమ మీద ఆధారపడ్డవారిని, తమ మీదే ఆశలు పెట్టుకొని జీవిస్తున్నవారిని రోడ్డున పడేసినట్టే అవుతుంది. ప్రతి ఒక్క మరణమూ సామాజికంగా, భావోద్వేగపరంగా, ఆర్థికంగా విపరీత ప్రభావం చూపుతుంది. అందుకే వీటిని నివారించటం ప్రతిఒక్కరి బాధ్యత, కర్తవ్యం. వరల్డ్ సూసైడ్ ప్రివెన్షన్ డే ఇదే సూచిస్తోంది. మనసు విప్పి మాట్లాడుకునే వాతావరణం కల్పించటం, సానుభూతి చూపటం, దన్నుగా నిలవటం ద్వారా ఆత్మహత్యలను నివారించాలని నినదిస్తోంది.

అన్నీ నివారించదగినవే ప్రపంచవ్యాప్తంగా ఏటా సుమారు 8 లక్షల మంది బలవన్మరణాలకు పాల్పడుతుండగా.. వీరిలో 1.71 లక్షల మంది మనదేశానికి చెందినవారే! నిజానికివన్నీ నివారించదగ్గ మరణాలే. ఒకింత సంయమనంతో వ్యవహరిస్తూ, సానుకూల దృక్పథంతో ఆలోచించగలిగితే వీటిని చాలావరకు ఆపేయొచ్చు. ఏదో సాధించాలనే తపన.. ఏమీ సాధించలేదేనన్న నిరాశ.. ఇంకేమీ సాధించలేమోనన్న నిస్పృహ.. ఇలాంటి స్థితిలోనే ఎంతోమంది నిండు జీవితాలను ఛిద్రం చేసుకుంటున్నారు. పరీక్షలో మార్కులు తక్కువ వచ్చాయనో.. భార్యతోనో, భర్తతోనో పొరపొచ్చాలు తలెత్తాయనో.. చిన్న చిన్న సమస్యలకే కుంగిపోయి బలవన్మరణాలకు పాల్పడటం ఎంతవరకు సమంజసం? తాము పోయినంత మాత్రాన సమస్యలు మాయమవుతాయా? ఆత్మహత్యలకు తెగబడే ముందు ఒక్క క్షణం ఆగి, తమను తాము ప్రశ్నించుకుంటే ఎన్నో జీవితాలు నిలబడతాయి.

### మానసిక సమస్యలు ప్రధానం

ఆత్మహత్యలతో ప్రాణాలు పోగొట్టుకుంటున్నవారిలో 90% మంది ఎప్పుడో అప్పుడు ఏదో ఒక మానసిక సమస్యతో బాధపడ్డవారే! వీటిల్లో ప్రధానమైంది కుంగుబాటు (డిప్రెషన్). దీని బారినపడ్డవారు తీవ్రమైన నిరాశా నిస్పృహల్లో కూరుకుపోయి, దేనికీ పనికిరామని భావిస్తుంటారు. ప్రతిదీ నిష్ప్రయోజనంగా తోస్తుంది. భవిష్యత్తు కనిపించదు. సమస్య తీవ్రమవుతున్న కొద్దీ తాము బతికి ప్రయోజనం లేదనే ఆలోచన మనసును తొలిచేస్తుంటుంది. దీన్ని గుర్తించి, సరైన చికిత్స తీసుకోకపోతే ఆత్మహత్యలకూ ప్రేరేపించొచ్చు. కొందరు జన్యుపరంగా కుంగుబాటుకు లోనవుతుంటారు. ఇలాంటి వారిలో కొందరు కుంగుబాటు లక్షణాలు.. తీవ్రమైన కష్టాలు, ఇబ్బందులేవీ లేకపోయినా ఆత్మహత్యలకు ఒడిగడుతుంటారు. మెదడులో సెరటోనిన్ స్థాయులు తగ్గటమూ కుంగుబాటుకు దారితీయొచ్చు. స్కిజోఫ్రినియా, బై పోలార్ డిజార్డర్ వంటి సమస్యలూ ఆత్మహత్యల ముప్పును పెంచొచ్చు.

### మూడు రకాలు..

ఆత్మహత్యలు ఎక్కువగా 15-24 ఏళ్లు, 45-60 ఏళ్ల వారిలో కనిపిస్తుంటాయి. నిజానికి ఆత్మహత్య ఆలోచన మనసులో మెదిలినా చాలామందిలో అక్కడితోనే ఆగిపోతుంది. కొందరు మాత్రం దాన్నుంచి బయటపడలేక, రకరకాల ప్రయత్నాలు, సన్నాహాలు చేసుకుంటూ.. చివరికి ఆత్మహత్యకు ఒడిగడుతుంటారు. ఇంకొందరు కోపంతోనో, సహనం నశించో విచక్షణ కోల్పోయి అప్పటికప్పుడు అఘాయిత్యానికి పాల్పడుతుంటారు (ఇంపల్సివ్ సూసైడ్).

బాత్రూమ్, పడకగదిలో మరీ ఎక్కువసేపు ఉండటం వంటి అనుమానాస్పద పరిస్థితుల్లో గడియ పగలగొట్టి అయినా లోపలికి వెళ్లి చూడాలి. ఏమాత్రం సంకోచం పనికిరాదు.

ఇప్పుడు ఆత్మహత్యల నివారణకు అన్నిచోట్లా సహాయ కేంద్రాలు ఉన్నాయి. ఫోన్ కాల్‌తోనూ సాయం చేస్తాయి. వీటిల్లో ఆత్మహత్యలకు పాల్పడేవారు చెప్పే మాటలను శ్రద్ధగా వింటూ, సానుభూతి చూపిస్తారు. ఇలా మాట్లాడే క్రమంలోనే మనసు మార్చుకునే వాళ్లు ఎందరో.

### నివారణ మార్గాలున్నాయి

కుంగుబాటుతో బాధపడుతున్నా యుక్తవయసు పిల్లలకు దాని గురించి తెలియదు. నిరాశా నిస్పృహలకు లోనవుతూ, ఏదో ఒక బలహీన క్షణాన తీవ్ర సాహసానికి ఒడిగడుతుంటారు. దీన్ని గుర్తించటం కీలకం. దీర్ఘకాలంగా హుషారు, సంతోషం లోపించటం.. రోజువారీ పనులనూ సరిగా చేసుకోలేకపోవటం, నలుగురితో కలివిడిగా లేకపోవటం వంటివన్నీ కుంగుబాటు సంకేతాలే. వీటిని గుర్తించి జాగ్రత్త పడడం, అవసరమైతే చికిత్స ఇప్పించాలి.

మానసిక సమస్యలతో బాధపడేవారు తమ బాధను తల్లిదండ్రులు, బంధువులు, తోటి విద్యార్థులు, స్నేహితులు, ఉపాధ్యాయుల వంటి వారి దగ్గర ఎప్పుడో అప్పుడు ఏదో ఒక రూపంలో వ్యక్తం చేసే ఉంటారు. తమలో తాము దాచుకోలేక, మోయలేకనే వాటిని ఇతరులతో పంచుకుంటున్నారనే సంగతిని అంతా గుర్తించాలి. మనసు విప్పి భావాలను పంచుకునే వాతావరణం కల్పించాలి. దీంతో సగం సమస్య మటుమాయం అవుతుంది.

ఆత్మహత్యకు పాల్పడే సూచనలు కనిపిస్తున్నప్పుడు నిరంతరం ఎవరో ఒకరు తోడుండటం మంచిది. మందులు, కత్తులు, బ్లేడులు, పురుగుమందులు, కిరోసిన్ వంటివి వారికి అందుబాటులో ఉండకుండా చూసుకోవాలి.

### ముప్పు కారకాలు

వృద్ధాప్యాన్ని భారంగా భావించడం, ఇటీవలే విడాకులు తీసుకోవడం, వ్యక్తిగత సంబంధాలు, అన్యోన్యత దెబ్బతినడం, దీర్ఘకాల జబ్బులతో బాధపడుతుండడం, జీవితమంతా నిరాశామయంగా కనిపించడం, పరీక్షల్లో ఫెయిల్ కావడం, ఉద్యోగం పోవడం, ఆర్థిక ఇబ్బందులు, జీవిత భాగస్వామి, ఆత్మీయుల మరణం, ఇంట్లో తరచూ గొడవలు, ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడడం , విడవకుండా, దీర్ఘకాలంగా వేధించే నొప్పులు, గృహ హింస, లైంగిక వేధింపుల వంటి వాటికి గురికావడం, కుటుంబంలో ఎవరైనా ఆత్మహత్యలకు పాల్పడటం, ఒకసారి ఆత్మహత్య చేసుకొని విఫలం కావడం

### ఇవీ హెచ్చరిక సంకేతాలు

ఒంటరిగా ఉండటానికి ఇష్టపడటం, స్నేహితులకు, బంధువులకు దూరంగా ఉండటం

పండుగలు, వివాహాల వంటి వేడుకల్లో పాల్గొనకపోవటం, సామాజిక కార్యక్రమాలంటే ఆసక్తి చూపకపోవటం, ఎప్పుడూ విచారంగా ఉండటం

తమ వస్తువులను వేరేవాళ్లకు ఇచ్చేయటం , ఆత్మహత్య లేఖలు రాయటానికి ప్రయత్నించటం, స్నేహితులకు 'గుడ్ బై' సందేశాలు పంపుతుండటం, బతకాలని అనిపించటం లేదని చుట్టుపక్కలవాళ్లతో అనటం, చావు గురించి ఎక్కువగా మాట్లాడుతుండటం, చనిపోయినవాళ్లు , ఎంత అదృష్టవంతులో అని చెబుతుండటం యాసిడ్, కిరోసిన్, బ్లేడ్లు, కత్తుల వంటివి గదిలో దాచుకోవటం , ముందే విల్లు రాసిపెట్టడం, మద్యం, మాదక ద్రవ్యాల అలవాట్లు

# పిక్కకు పోషణ



అర్ధరాత్రి మంచి గాఢనిద్రలో ఉండగా పిక్క కండరాలు పట్టేయటం, తీవ్రమైన నొప్పితో నిద్రలోంచి లేవటం చాలామందికి అనుభవమే. ఇది వృద్ధుల్లో మరింత ఎక్కువ. పిక్కలు పట్టేయటానికి ప్రధాన కారణం కదలికలకు తోడ్పడే చలన నాడులు వేగంగా, మాటిమాటికీ ఉత్తేజితం కావటం. వయసు మీద పడుతున్నకొద్దీ ఈ నాడులు క్షీణిస్తూ వస్తాయి కాబట్టి వృద్ధాప్యంలో మరింత ఎక్కువగా పిక్కలు పట్టేస్తుంటాయి. అరవై ఏళ్లు పైబడ్డవారిలో సుమారు మూడింట ఒకరు, 80 ఏళ్లు దాటినవారిలో దాదాపు సగం మంది పిక్క కండరాలు పట్టేయటంతో సతమతమవుతుంటారు. కండరాలు బలంగా ఉండటానికి, పిక్కలు పట్టేయకుండా చూసుకోవటానికి వ్యాయామం కీలకమే అయినా పోషకాహారమూ ముఖ్యమే. కండరాల పనితీరును కాపాడే అలాంటి కొన్ని పోషకాలు ఇవిగో..

మెగ్నీషియం: ఇది కండరాలు వదులుగా ఉండేలా చేస్తుంది. మెగ్నీషియం మోతాదులు తగ్గితే తరచూ కండరాలు పట్టేస్తుంటాయి, బిగుసుకుపోతుంటాయి. వృద్ధుల్లో ఇది మరింత ఎక్కువ.

విటమిన్ డి: ఇది కండరాలు బలోపేతం కావటానికి, సమన్వయంతో పని చేయటానికి తోడ్పడుతుంది. క్యాల్షియాన్ని శరీరం గ్రహించుకునేలా చేయటంలో సాయం చేస్తుంది. దీంతో కండరం సరిగా సంకోచించేలా చేస్తుంది. విటమిన్ డి తగ్గితే కండర బలహీనత, కింద పడిపోయే ముప్పు పెరుగుతున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.

విటమిన్ ఇ: యాంటీఆక్సిడెంట్‌గా పనిచేసే ఇది రక్త ప్రసరణను పెంచుతుంది. వాపు ప్రక్రియను తగ్గిస్తుంది. ఇలా కండరాలు కోలుకోవటానికి తోడ్పడుతుంది. నిస్సత్తువను నివారిస్తుంది. కాడ్ లివర్ నూనె: ఇందులో సహజంగానే విటమిన్ డి,

ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలుంటాయి. ఇవి వాపు ప్రక్రియ తగ్గటానికి, కండరాలు కోలుకోవటానికి సహకరిస్తాయి. అందువల్ల కండరాలు బలంగా ఉండేలా చూసుకోవటానికి కాడ్ లివర్ నూనె మంచి పోషకమని చెప్పుకోవచ్చు. పిక్కలు పట్టేయటాన్ని తగ్గించుకోవటానికి, కదలికలు సాఫీగా సాగటానికి వృద్ధులకు బాగా తోడ్పడుతుంది. కదలికలకు, ఇతరుల మీద ఆధారపడకుండా ఉండటానికి, మొత్తంగా ఆరోగ్య సంరక్షణకు కండరాలే కీలకం. మెగ్నీషియం, విటమిన్ డి, విటమిన్ ఇ వంటి పోషకాలను తగినంతగా తీసుకోవటం.. అలాగే చురుకుగా ఉండటం ద్వారా కండరాలను బలంగా ఉంచుకోవచ్చు. ఆహారం, అవసరమైతే మాత్రలు లేదా తేలికైన జీవనశైలి మార్పులతో కండరాలను కాపాడుకోవటం మీద శ్రద్ధ పెట్టాలి. ముఖ్యంగా వయసు మీద పడుతున్నకొద్దీ హాయిగా జీవించటానికి ఇది అత్యవసరమని గుర్తించాలి.

### ఆధ్యాత్మికం : బుద్ధి అంటే ఏంటీ.. బుద్ధి లేకపోతే వచ్చే నష్టాలు ఏంటీ..

# యోగస్థితి లేకపోతే బుద్ధి ఉండదా..?




కర్మాచరణం.. బుద్ధి యోగంతో చెయ్యమని కదా చెప్పింది. ఆ బుద్ధి అన్ని సమయాల్లో సరిగ్గా పని చేయకపోవటానికి కారణం ఏమిటి? ఇష్టపడి కానీ, అయిష్టంతో కాని ఇంద్రియాలతో వ్యవహరించినట్టయితే మానవుడు ఇంద్రియాలలోనే నివసించటం జరుగుతుంది. ఏదైనా కావాలనే అభిలాషతోనైనా నిరంతరం తలుచుకుంటూ ఉండవచ్చు. కోరికని జయించాలనే భావంతో దానినే అనుక్షణం తలచుకుంటూ ఉండవచ్చు.రెండు సందర్భాలలోనూ ఇంద్రియాలకి లక్ష్యాలైన వాటిని తలచుకుంటూ ఉండటం వల్ల వాటితో సంబంధం ఏర్పడుతుంది. సంబంధం వల్ల కోరిక కలుగుతుంది. తెలియని వస్తువు కావాలనిపించదు కదా. ముందుగా ఇష్టం లేని వస్తువు మీద కోరిక కలుగుతుంది. దీనినే వైరభక్తి అనవచ్చునేమో. దీనికి ఉదాహరణగా ప్రస్తుత కాలంలో చాలామందికి ఉన్న చాలా అలవాట్లని (మద్యం, పొగాకు, గంజాయి మొదలైనవి) చెప్పవచ్చు. ఇవి కావాలని ఎవరూ. అనుకోరు. మొదటిమారు రుచి చూసినప్పుడు నచ్చకపోయినా, వాటి సాన్నిహిత్యం వాటికి అలవాటు పడేట్టు చేస్తుంది. అంటే ఇష్టం వల్ల మాత్రమే కాదు, తీవ్రమైన అయిష్టం వల్ల కూడా సంగం కలుగుతుంది. సంగం వల్ల కోరిక కలుగుతుంది. కోరిక క్రోధానికి దారి తీస్తుంది. ఎట్లాగంటే. అనుకున్న కోరిక తీరకపోయినా, తీరటానికి అవరోధాలు కలిగినా వచ్చేది కోపమే కదా. ఆ కోపం నిలబడిపోతే అది క్రోధం అవుతుంది. కామము.. క్రోధము జంటగా ఉంటాయి. క్రోధం ఉన్నప్పుడు. తెలివికి పొర కమ్ముతుంది. దీనివల్ల అంతకుముందు. తెలిసిన విషయాలు కూడా గుర్తు రావు. మామూలుగా కూడా కోపంలో ఒకదానికి బదులు మరొకటి చేయటం, అసలు విషయం గుర్తురావటం లేదని బాధపడుతూ ఉండటం గమనించవచ్చు. తెలిసిన మంచి విషయాలే మరపుకి రావటంతో బుద్ధి నశిస్తుంది. బుద్ధి నశిస్తే సమస్తం నాశనమైనట్టే కదా..!

బుద్ధి నశించకుండా దానితో కలిసి ఉండటం (బుద్ధి యోగం) వల్ల రాగద్వేషాలు తొలగిపోతాయి. అంటే తీవ్రమైన ఇష్టం కానీ, అయిష్టం కాని ఉండవు. ఇంద్రియాలు ఇంద్రియార్థాలలో వర్తిస్తున్నా ఇంద్రియాలు తన ఆధీనంలోనే ఉంటాయి. సమర్థుడైన యజమాని ఆధీనంలో ఉన్న సేవకులలాగా ఇంద్రియాలు వర్తిస్తూ ఉంటాయి. యజమాని మంచి వాడైనప్పుడు సేవకులు బలవంతంగా కాక ప్రేమతో, ఇష్టంగా పనిచేస్తారు.. అప్పుడు సేవకులు తాము చేసే పనిని సంతోషంగా చేస్తారు. వారికి కూడా ఆనందం లభిస్తుంది – జీత భత్యాలతో పాటు. అదేవిధంగా ఇంద్రియాలు తన అధీనంలో ఉన్నప్పుడు కన్ను తనకి నచ్చిన రూపంలో. వర్తిస్తున్నా, చెవి తనకి ఇష్టమైన శబ్దమునందు వర్తిస్తున్నా, నాలుక కోరిన రుచియందు వర్తిస్తున్నా, ముక్కు తనను ఆకర్షించిన వాసనను ఆస్వాదిస్తున్నా, శరీరం స్పర్శను ఆనందిస్తున్నా అవి తన ఆధీనంలో ఉంటాయి. వాటిని నిరోధించే ప్రయత్నం చేస్తే ఎదిరించటానికి సిద్ధం అవుతాయి. వాటిపై నిఘా ఉంచి వాటి పనిని వాటిని చేసుకోనిస్తే మంచిది. కాస్త అలుసు ఇస్తే మాత్రం నెత్తికెక్కి పెత్తనం చేస్తాయి. బానిసని చేసుకుంటాయి. అంటే అతిగా ఇష్టపడ్డా, కోప్పడ్డా సంగమే కదా. ఇంద్రియాలు తన ఆధీనంలో ఉంటే అభిముఖ్యం కాని, వైముఖ్యం కాని తన చేతిలోనే ఉంటాయి కాని ఇంద్రియాలకి ఉండని స్థితి వస్తుంది. అంటే ఇంద్రియాల మీది పెత్తనం మనసు చేతిలో నుండి బుద్ధి చేతికి అప్పచెప్పటం జరుగుతుంది. అప్పుడు మనిషి తన పట్ల విధేయత ఉన్న తనలోని భాగాలు ఉన్నవాడు అవుతాడు. దీని వల్ల జీవుడు ప్రసన్నంగా ఉంటాడు. కదలని నీటిలో ఆకాశం, సూర్యుడు, చంద్రబింబం, నక్షత్రాలు మొదలైన శాశ్వత తత్వాలు యథాతథంగా ప్రతిబింబించినట్టురాగద్వేషాదుల చేత, ఇతరుల గురించి, వస్తువుల గురించి, అభిప్రాయాల చేత కలుషితం కాని మనసులో ఎదుటివారి యందున్న దైవీతత్వం ప్రతిబింబిస్తుంది. అదే ప్రసన్నమైన మనసు. దీనివల్ల దుఃఖానికి కారణాలైనవి అన్నీ పోతాయి. దుఃఖం పోతే మిగిలేది బుద్ధి. అదే తానై ఉండటం.

యోగస్థితి లేక పోతే బుద్ధి ఉండదు. బుద్ధి మనసుగా, ఇంద్రియాలుగా చెల్లా చెదురైపోతూ ఉంటుంది. చెదిరిన స్థితిలో, దానిలో ప్రతిబింబించే భగవత్తత్త్వం కూడా సమగ్రంగా ఉండదు. అలలున్న కోనేటిలో సూర్యుడి ప్రతిబింబంలాగా ముక్కలు ముక్కలుగా కనపడుతుంది. భగవన్మయమైన ప్రకృతి లేక వాతావరణం కల్లోలంగా ఉన్న మనసు మీద ప్రతిబింబించితే భగవంతుడుగా కాక వస్తువులుగా, కోరికలుగా, బంధుత్వాలుగా, శతృత్వాలుగా, సుఖ దుఃఖాలుగా కనపడుతుంది. కనుక దైవభావన ఉండదు. ఇంక శాంతి ఎట్లా ఉంటుంది? శాంతి లేని వాడికి సౌఖ్యం ఉండదు కదా..


దీనికి మంచి పోలిక చెపుతాడు శ్రీకృష్ణుడు. బాగా అర్థమై వంటపట్టటానికి, ఉప్పెన వచ్చినప్పుడు గాలి వాలుకి వెడుతున్న కెరటాలు ఎటు తీసుకెళ్తే నావ అటు వెళ్ళినట్టు.. ఇంద్రియాలు అనే అలల చేత కదపబడుతున్న ప్రజ్ఞ కూడా అవి తీసుకువెళ్ళిన తీరానికే చేరుతుంది. కానీ గమ్యం అది కాదు కదా. అనుకున్న గమ్యం చేరటానిక్ ప్రజ్ఞని బుద్ధితో యోగం చెయ్యాలి. యోగం అంటే కలయిక అని కదా అర్థం. అంటే ప్రజ్ఞని బుద్ధితో చేర్చాలి. ఇదే గొప్ప నేర్పు. ఈ నేర్పు లేకపోతే లక్ష్యం చేరలేము. అందుకే 'బుద్ధి నాశాత్ ప్రణశ్యతి' అని నశించకుండా ఉండే మార్గం తెలియజేశాడు జగద్గురువు శ్రీకృష్ణుడు..



# ఏఏ 22లో స్పెషల్ సర్‌ప్రైజ్ ఇతడే

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ తెరకెక్కిస్తున్న భారీ సైన్స్ ఫిక్షన్ చిత్రం శరవేగంగా చిత్రీకరణ పూర్తి చేసుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా కాస్టింగ్, సాంకేతిక నిపుణులు సహా దేనిలోను రాజీ అన్నదే లేకుండా అద్భుతగా ప్లాన్ చేస్తున్నారు నిర్మాతలు.

ఈ భారీ ప్రయోగాత్మక చిత్రంలో బాలీవుడ్ అందాల కథానాయిక దీపిక పదుకొనే బన్ని సరసన నటిస్తోంది. తాజా సమాచారం మేరకు ఈ చిత్రంలో కోలీవుడ్ కమెడియన్ యోగిబాబు ఓ కీలక పాత్రను పోషిస్తున్నారు. ఇక ఇదే చిత్రంలో మృణాల్ ఠాకూర్ కూడా ఓ ముఖ్యమైన పాత్రను పోషిస్తోందని తెలిసింది. దీంతో యోగిబాబు, మృణాల్ ల పాత్రలు ప్రత్యేకత ఏమిటో తెలుసుకోవాలనే ఉత్సుకత అభిమానుల్లో పెరిగింది.ప్రభాస్ %-%కల్కి 2898 ఏడి%-% పాన్ ఇండియా కేటగిరీలో సంచలన విజయం సాధించింది. ఆ తర్వాత మళ్లీ ప్రణాళికా బద్ధంగా రూపొందిస్తున్న ఈ సినిమాకు నాన్ థియేట్రికల్, డిజిటల్ హక్కుల కోసం భారీ డిమాండ్ నెలకొంది. జవాన్ చిత్రంతో పాన్ ఇండియా మార్కెట్లో సత్తా చాటిన అట్లీ ఈసారి సైన్స్ ఫిక్షన్ కాన్సెప్టుతో భారీ ప్రయోగం చేస్తున్నాడు. షారూఖ్- అట్లీ కాంబినేషన్ మూవీ జవాన్ లో యోగిబాబు ఓ కీలక పాత్రను పోషించారు. ఆ తర్వాత మళ్లీ భారీ ప్రయోగాత్మక చిత్రంలో యోగిబాబు పాత్ర ఎలా ఉంటుందో చూడాలన్న ఆసక్తి నెలకొంది.




ఆంచల్ ముంజాల్ శ్వేత సొగసులో గ్రేస్‌ను ప్రసరిస్తుంది



ధ్వని భానుశాలి తెలుపు రంగులో సొగసును ప్రసరిస్తుంది

## పిక్‌టాక్ : మరో స్టన్నింగ్ లుక్‌లో గ్లోబల్ బ్యూటీ

గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా హాలీవుడ్ మూవీస్‌తో పాటు వెబ్ సిరీస్‌తో బిజీ బిజీగా ఉంది. గత పదేళ్ల కాలంలో ఆమె స్థాయి, క్రేజ్ అమాంతం పెరిగింది. అంతర్జాతీయ స్థాయిలో ప్రియాంక చోప్రాకు ఉన్న ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పటి వరకు ఏ ఇండియన్ సెలబ్రిటీ దక్కించుకోలేని స్థాయిలో సోషల్ మీడియాలో, బయట కూడా ఫాలోయింగ్ దక్కించుకున్న ప్రియాంక చోప్రా ఇన్‌స్టాగ్రామ్‌లో రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలతో పాటు, తన భర్తతో ఉన్న ఫోటోలు, ఇతర ఫ్యామిలీ ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఏకంగా 92.5 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న ప్రియాంక చోప్రా ఏ చిన్న పోస్ట్ చేసిన లక్షల్లో లైక్స్, షేర్స్ వస్తూ ఉంటాయి. తాజాగా ఈమె తన కొత్త స్టన్నింగ్ ఔట్ ఫిట్ ఫోటోలను షేర్ చేయడం ద్వారా చూపు తిప్పునివ్వడం లేదు.



### ప్రియాంక చోప్రా అందాల ఆరబోత ఫోటోలు

ఏ కూల్ సెప్టెంబర్ నైట్ అంటూ ఈ ఫోటోలకు క్యాప్షన్ ఇచ్చి ప్రియాంక చోప్రా షేర్ చేసింది. లొకేషన్ ను న్యూయార్క్ ను ట్యాగ్ చేసింది. దాంతో ప్రస్తుతం ఈమె అమెరికాలో ఉన్నట్లుగా నిర్ధారణ అయింది. ఎక్కువగా ఈమె అమెరికాలోనే ఉంటుంది. షూటింగ్స్ సమయంలో మాత్రమే ఈమె ఇండియాకు వస్తుంది. తాజాగా ఈమె షేర్ చేసిన ఈ స్టన్నింగ్ ఫోటోలను డీప్‌గా చూస్తే ఆమె అభిమానులు సర్‌ప్రైజ్ అవుతారు. ఇంతకు ముందుతో పోల్చితే పీసీ మరింత అందంగా, సన్నగా నాజూకుగా అయిందనే కామెంట్స్ వస్తున్నాయి. సాధారణంగానే ప్రియాంక ఫోటోలకు చాలా పాజిటివ్ కామెంట్స్ వస్తాయి. ఈసారి అంతకు మించి అన్నట్లుగా కామెంట్స్ వస్తున్న నేపథ్యంలో ప్రియాంక వయసు పెరిగినా కొద్ది మరింత అందంగా మారుతుంది అనే కామెంట్స్ నిజంగానే నిజం కావచ్చు అని చాలా మంది అంటున్నారు.

### ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రియాంక చోప్రా ఫోటో షూట్

భర్త నిక్‌తో కలిసి ప్రియాంక చోప్రా ఇచ్చిన ఫోజ్ సైతం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రియాంక రెగ్యులర్‌గా పార్టీలకు హాజరు అవుతూ ఉంటుంది. అక్కడ తీసుకున్న ఫోటోలు ఇలా షేర్ చేయడం మనం చూడవచ్చు. ప్రతి పార్టీకి పీసీ ఇంతే అందంగా తయారు అవుతుంది. అయినా కూడా ఈసారి అంతకు మించి అందంగా పీసీ ఉంది అంటూ ప్రతి సారి అభిమానులు మాట్లాడుకోవడం మనం చూస్తూ ఉంటాం. ఈ మధ్య కాలంలో హీరోయిన్‌గా వరుసగా ఇండియన్ మూవీస్‌లో చేస్తున్న ప్రియాంక చోప్రా హాలీవుడ్ సినిమాలు, సిరీస్‌ల్లోనూ నటించేందుకు కథలు వింటున్నట్లు తెలుస్తోంది. త్వరలో వంద మిలియన్ ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్స్ మైలు రాయిని చేరబోతున్న ప్రియాంక చోప్రా ఆ ఘడియ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లు తెలుస్తోంది. అందుకోసం ప్రత్యేకంగా సెలబ్రేట్ చేసుకునే అవకాశాలు ఉన్నాయి.

### మహేష్ బాబు - రాజమౌళి సినిమాలో హీరోయిన్‌గా

ప్రస్తుతం ప్రియాంక చోప్రా నటిస్తున్న మహేష్ బాబు - రాజమౌళి సినిమా వచ్చే ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. కానీ ఇప్పటి వరకు రాజమౌళి నుంచి కనీసం చిన్న ప్రకటన కూడా రాలేదు. సాధారణంగా రాజమౌళి సినిమా ఎప్పుడు వస్తుంది, ఎలా ఉంటుంది అనే విషయాలను చెబుతూ ఉంటారు. కానీ ఈ సినిమా విషయంలో ఆయన నుంచి ప్రకటన రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. మహేష్ బాబు అభిమానులు మాత్రం ఈ సినిమాను 2027లో చూస్తామనే ఆశతో ఉన్నారు. ప్రియాంక చోప్రా, మహేష్ బాబు కలిసి మొదటి సారి నటిస్తున్నారు. పీసీ కారణంగా బాలీవుడ్‌లోనూ ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ కోసం ఈ సినిమాలో ప్రియాంక చోప్రాను ఎంపిక చేసి ఉంటారు అనేది టాక్. ఆస్కార్ రేంజ్‌లో మరోసారి ఈ సినిమాను రాజమౌళి తీసుకు వెళ్తాడా అనేది చూడాలి.